http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 25 మే 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad




# గులాబీలో కోవర్టులు?

కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి

తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు

అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్

అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు.

పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది.





## చల్లని కబురు..

- కేరళను తాకిన నైరుతి రుతుపవనాలు
- ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటన
- నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం
- కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం

### తెలంగాణ అభివృద్ధికి కేంద్రం

# సహకరించాలి

- రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ అనుమతులు
- ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగంలో భూసేకరణకు 50 శాతం వరకు తెలంగాణ ప్రభుత్వం కూడా భరించడానికి సిద్ధంగా ఉంది
- సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలి



ఢిల్లీ

నీతి ఆయోగ్ భేటీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శనివారం ప్రత్యేకంగా కలిశారు. హైదరాబాద్ మెట్రో రెండో దశకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మెట్రో రెండో దశకు కేబినెట్ అనుమతికి అవసరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని, పట్టణాభివృద్ధి శాఖకు తగిన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు ఉత్తర భాగానికి ఆర్థిక, కేబినెట్ అనుమతులు ఇవ్వాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. రీజనల్ రింగ్ రోడ్డు కోసం ఉత్తర భాగంతో పాటు.. దక్షిణ భాగానికి కూడా ఏకకాలంలో - మిగతా3లో



# బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది

- కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించింది
- బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి
- కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు.

ఢిల్లీ

బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుందంటూ టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కవిత ఇచ్చిన ఝలక్‌తో కేటీఆర్‌కు మతి భ్రమించిందన్నారు. ఇంట్లో కంపటి తట్టుకోలేక కేటీఆర్ సతమతమవుతున్నారంటూ చెప్పుకొచ్చారు. కవిత ఎపిసోడ్ - మిగతా3లో



## విండోషేడ్స్ మూసి ఉంచాలి

- వాణిజ్య విమానాలకు డీజీసీఏ కీలక సూచన
- మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత స్థావరాల వద్ద ఈ సూచన తప్పక పాటించాలి
- విమానం టేకాఫ్ అయిన తర్వాత 10వేల అడుగుల ఎత్తుకు వెళ్లేవరకు, ల్యాండింగ్ సమయంలో ఈ ఎత్తుకు దిగిన తర్వాత ఆ నిబంధన వర్తిస్తుంది.

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి.. ఆసుపత్రుల్లో హైఅలర్ట్

- జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1
- ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు నమోదు
- తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు.



## అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది

పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదు

తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉంది


పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చు

సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు

పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్

## 200 మంది ఉగ్రవాదుల్ని లేపేశారు..

# మహిళా పైలట్లకు బిగ్ సెల్యూట్!




పహల్గాం దాడితో అమాయక పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్‌తో గట్టిగా బుద్ధి చెప్పింది భారత్. 9 ఉగ్రస్థావరాలపై అటాక్ చేసి 100 మందికి పైగా టెర్రరిస్టులను మట్టుబెట్టింది. ఆ తర్వాత ఎదురుదాడికి దిగిన పాకిస్థాన్‌కు మూడు చెరువుల నీళ్లు తాగించారు మన సైనికులు. డ్రోన్లు, క్షిపణులతో పాక్ ఆర్మీ పోస్టులు, ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేశారు. దీంతో భయపడ్డ పాక్.. కాల్పులు ఆపండి మహాప్రభో అంటూ కాళ్ల బేరానికి వచ్చింది. ఇప్పుడు ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు తగ్గుముఖం పట్టాయి. దీంతో ఆపరేషన్ సిందూర్ ముగిసిందని చాలా మంది అనుకుంటున్నారు. అయితే మన సైనికుల వీరగాథలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. మే 7వ తేదీన జరిపిన దాడిలో భారత మహిళా పైలట్లు ఏకంగా 200 మందికి పైగా టెర్రరిస్టులను లేపేశారని రక్షణ శాఖ వర్గాలు వెల్లడించాయి. వీరిలో 170 మంది టెర్రరిస్టులు, 42 మంది శత్రుదేశ సైనికులు ఉన్నట్లు స్పష్టం చేశాయి.

వారిదే ప్రధాన పాత్ర!

పాకిస్థాన్‌లోని కీలక ఉగ్రస్థావరాలు ముఖ్యంగా బహవల్‌పూర్‌లోని జైషే మహ్మద్ టెర్రర్ క్యాంప్ పూర్తిగా ధ్వంసమైందని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. ఉగ్రవాది మౌలానా మసూద్ అజహర్ కుటుంబంలోని చాలా మంది హతమయ్యారని పేర్కొంది. ఈ వైమానిక దాడుల్లో భారత మహిళా పైలట్లు కీలక పాత్ర పోషించారని వివరించింది. బ్రహ్మోస్ క్షిపణులు అద్భుతంగా పని చేశాయని స్పష్టం చేసింది. మే 7న జరిపిన దాడులతో పాటు మే 9, 10 తేదీల్లో పాకిస్థాన్‌లోని సర్గోదా, రహీం యార్ ఖాన్, నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌లపై జరిపిన దాడుల్లోనూ భారత మహిళా పైలట్ల పాత్ర ఎంతో కీలకమని రక్షణ శాఖ వర్గాలు తెలిపాయి. దీంతో మహిళా పైలట్ల మీద ప్రశంసల జల్లులు కురుస్తున్నాయి. వారికి బిగ్ సెల్యూట్ అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. ఇదీ ఇండియా పవర్ అని కామెంట్స్ చేస్తున్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదని అధికారిక వర్గాలు చెప్పాయి. భద్రతా బలగాలు ఇంకా హైఅలర్ట్‌లో ఉన్నాయని వెల్లడించాయి.

# ట్రంప్.. మరో షాక్...

## 788 మంది భారతీయ విద్యార్థుల పరిస్థితేలంటి?



**న్యూఢిల్లీ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ యూనివర్సిటీ మధ్య కొనసాగుతున్న ఉద్రిక్తత ఆగే సంకేతాలు కనిపించడం లేదు. ఇంతలో, ట్రంప్ ప్రభుత్వం ఒక షాకింగ్ నిర్ణయం తీసుకుంది. విదేశీ విద్యార్థులు ప్రస్తుతానికి హార్వర్డ్‌లో ప్రవేశం పొందలేరు. విశ్వవిద్యాలయంలో విదేశీ విద్యార్థుల ప్రవేశాన్ని నిలిపివేసిస్తూ ట్రంప్ సర్కార్ నిర్ణయం తీసుకుంది. దీంతో భారతదేశం తోపాటు ప్రపంచంలోని ఇతర దేశాల విద్యార్థులను ఆందోళనకు గురి చేస్తోంది. డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్‌ల్యాండ్ సెక్యూరిటీ కార్యదర్శి క్రిస్టి నోయెమ్, ఈ మేరకు హార్వర్డ్ విశ్వవిద్యాలయానికి లేఖను పంపారని న్యూయార్క్ టైమ్స్ ఈ వార్తను అందించింది. "హార్వర్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థి, విద్యా మార్పిడి ప్రవేశ కార్యక్రమం గుర్తింపు రద్దు చేస్తున్నట్లు తెలియజేయడానికి లేఖ వ్రాస్తున్నాను, ఇది వెంటనే అమలులోకి వస్తుంది" అని నోయెమ్ లేఖలో రాశారు.హార్వర్డ్ అధికారిక రికార్డుల ప్రకారం, ప్రతి సంవత్సరం 500 నుండి 800 మంది భారతీయ విద్యార్థులు ఇక్కడ ప్రవేశం పొందుతున్నారు. ప్రతి సంవత్సరం ప్రపంచం నలు మూలల నుండి దాదాపు 6,800 మంది విద్యార్థులు ఇక్కడికి వస్తారు. ఈ సంవత్సరం 788 మంది భారతీయ విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇప్పుడు అలాంటి పరిస్థితిలో, ఈ విద్యార్థుల సమస్యలు పెరగబోతున్నాయి. విదేశీ విద్యార్థులు వేరే సంస్థలో అడ్మిషన్ తీసుకోవాలని లేదా అమెరికాలో వారి చట్టపరమైన హోదాను కోల్పోవాలని కోరారు. అందువల్ల, భారతీయ విద్యార్థులు మరొక సంస్థలో ప్రవేశం పొందే అవకాశం ఉంటుంది. వారు అలా చేయకపోతే, వారు అమెరికా వదిలి వెళ్ళవలసి రావచ్చు.హార్వర్డ్‌లో ప్రస్తుత సెమిస్టర్ పూర్తి చేసిన విద్యార్థులకు మాత్రం ఒక ఉపశమన వార్త. వారు తమ గ్రాడ్యుయేషన్ పూర్తి చేయగలుగుతారు. హోంల్యాండ్ సెక్యూరిటీ విభాగం కార్యదర్శి క్రిస్టి నోయెమ్ తన లేఖలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. ట్రంప్ ప్రభుత్వం చేసిన మార్పు 2025-26 విద్యా సంవత్సరం నుండి అమలు చేయడం జరుగుతుందని ఆయన రాశారు.డొనాల్డ్ ట్రంప్-హార్వర్డ్ మధ్య వివాదం నెలకొంది. ట్రంప్ పరిపాలన తన సొంత కోరికల ప్రకారం విశ్వవిద్యాలయాన్ని నడపాలని కోరుకుం టుంది. కానీ హార్వర్డ్ దీనికి పూర్తిగా సిద్ధంగా లేదు. యూదు లపై ద్వేషాన్ని ఆపడంలో హార్వర్డ్ విఫలమైందని ట్రంప్ ఆరో పించారు. యూదు విద్యార్థులు, ప్రొఫెసర్లపై వివక్ష ఉందని ట్రంప్ సర్కార్ ఆరోపించింది. ఇప్పుడు విదేశీ విద్యార్థుల విషయంలో ట్రంప్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని విశ్వవి ద్యాలయంపై పెరుగుతున్న ఒత్తిడి ఇదే

## అయోధ్యలో వేగంగా రామమందిర పనులు

# సప్త మందిర విభాగం నిర్మాణం పూర్తి



**లక్నో :** అయోధ్యలోని రామ జన్మభూమి ఆలయ నిర్మాణ పనులు ఇప్పుడు చివరి దశకు చేరుకున్నాయి. ఈ ఆలయ నిర్మాణం పనులకు సంబంధించిన ముఖ్యమైన సమాచారాన్ని ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ఈరోజు పంచుకున్నారు. రామ దర్బారలో ప్రతిష్టించాల్సిన దైవిక విగ్రహాలు ఈ రోజు ఎప్పుడైనా ఆలయ ప్రాంగణానికి చేరుకోవచ్చని చెప్పారు. ఈ విగ్రహాలను మొదటి అంతస్తులో ప్రతిష్టిస్తారు. రామ దర్బార్ లో శ్రీరాముడు, సీత దేవి, లక్ష్మణుడు, హనుమంతుడి విగ్రహాలు కొలువు దీరనున్నారు.ప్రాణ ప్రతిష్ఠకి సంబంధించిన మతపరమైన ఆచారాలు జూన్ 3 నుంచి ప్రా రంభమై జూన్ 5న ముగుస్తాయి. ఈ ప్రత్యేక సందర్భానికి ముందు.. ప్రధాన ఆలయ నిర్మాణ పనులన్నీ పూర్తవుతాయి. ప్రాకారము, శేషావతార ఆలయం వంటి మిగిలిన నిర్మాణం పనులు సెప్టెంబర్ , అక్టోబర్ మధ్య పూర్తయ్యే అవకాశం ఉందని చెప్పారు.సప్త మందిర విభాగం నిర్మాణం ఇప్పటికే పూర్తయింది. అక్కడ ఋషులు, సాధువుల విగ్రహాలను ప్రతిష్టించారు. అంతేకాదు ఈ ఆలయం మధ్యలో ఉన్న పుష్కరణి నిర్మాణం కూడా పూర్తయింది. నిర్మాణ కమిటీ చైర్మన్ నృపేంద్ర మిశ్రా ప్రకారం.. 2020 లో నిర్ణయించిన నిర్మాణ ప్రణాళికలోని అన్ని పనులు 2025 ఏడాది చిరకి పూర్తవుతా యి. ఆలయానికి సంబంధించిన గేట్ల గురించి మాట్లాడు కుంటే.. నాలుగు ప్రధాన గేట్లు నిర్మిస్తున్నారు. వీటిలో ఉత్తర ద్వారం మే నాటికి సిద్ధంగా ఉండాల్సి ఉంది.. అయితే నిర్మాణంలో తలెత్తిన కొన్ని సాంకేతిక అడ్డంకుల కారణంగా.. ఈగేటు ఇప్పుడు జూన్ 30 నాటికి పూర్తవుతుంది. దీని తరు వాత గేట్ నంబర్ 11 నిర్మాణం ఆగస్టు చివరి నాటికి పూర్తవు తుంది. గేట్ నంబర్ 3 నిర్మాణం పని ప్రారంభమవు తుంది.దీనితో పాటు ఆడిటోరియం, అతిథి గృహం, ఇతర సౌకర్యాల నిర్మాణ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయి. రామమందిర నిర్మాణం షెడ్యూల్ ప్రకారం జరుగుతోంది, త్వరలో ఈ దివ్య నివాసం పూర్తవుతుందని చెప్పారు

## శరవేగంగా కోవిడ్ వ్యాప్తి..

## ఆసుపత్రుల్లో హైఅలర్ట్



**న్యూఢిల్లీ:** దేశంలో కరోనావైరస్ మరోసారి విజృంభిస్తోంది. ఈసారి కొత్త ఉపరకాల రూపంలో కలకలం సృష్టిస్తోంది. దాదాపు.. ఏడాదిన్నర తర్వాత పలు రాష్ట్రాల్లో కోవిడ్-19 కేసులు నమోదు అవుతున్నాయి. మరీ ముఖ్యంగా గ్రామీణేతర ప్రాంతాల్లోనే వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటోంది. జేఎన్.1 వేరియంట్ నుంచి పుట్టుకొచ్చిన మరో కొత్త వేరియెంట్లు ఎల్ఎఫ్.7, ఎన్బీ.1.8.1 భారత్‌లో వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియం శనివారం ఈ విషయాన్ని వెల్లడించింది. ఢిల్లీ, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, మహారాష్ట్ర, కొత్త కేసులు వెలుగు చూశాయి. ఏడాదిన్నర తర్వాత ఒడిషాలో కొత్త కేసు నమోదుకాగా, రాజధాని రీజియన్‌లో మూడేళ్ల తర్వాత కోవిడ్ కేసులు అత్యధికంగా నమోదు అయ్యాయి. కేరళలో గరిష్టంగా 273 కోవిడ్ కేసులు, కర్ణాటకలో 35, మహారాష్ట్ర ముంబైలో 95.. థానేలో 10, ఢిల్లీలో 23 కేసులు రికార్డయ్యాయి.

తెలుగు రాష్ట్రాలు సహా పలు రాష్ట్రాల్లో వైరస్ లక్షణాలతో ఆస్పత్రుల్లో బాధితులు చేరుతున్నప్పటికీ.. అధికారికంగా మాత్రం ప్రకటించడం లేదు. అదే సమయంలో కేంద్ర ఆరోగ్య శాఖ కూడా రాష్ట్రాల కోసం ఎలాంటి మార్గదర్శకాలు జారీ చేయలేదు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) జేఎన్.1 వేరియంట్‌ను దాని వేగవంతమైన వ్యాప్తి కారణంగా 'వేరియంట్ ఆఫ్ ఇంటరెస్ట్'గా వర్గీకరించింది. కానీ, ప్రస్తుతానికి 'వేరియంట్ ఆఫ్ కన్సర్న్'గా ప్రకటించలేదు. మరోవైపు.. శరవేగంగా కొత్త వేరియెంట్లు వ్యాప్తిస్తున్నప్పటికీ.. లక్షణాలు మాత్రం స్వలంగానే ఉంటున్నాయని వైద్యులు చెబుతున్నారు. ఈ కొత్త ఉపరకాల లక్షణాలు సాధారణంగా గతంలోని ఒమిక్రాన్ వేరియంట్ల మాదిరిగానే ఉంటున్నాయి. గొంతు నొప్పి, తేలికపాటి దగ్గు, అలసట, జ్వరం వంటివి ప్రధాన లక్షణాలుగా కన్పిస్తున్నాయి. అయితే, డెల్టా వంటి పాత వేరియంట్లలో కనిపించిన రుచి, వాసన కోల్పోవడం వంటి లక్షణాలు ఈ కొత్త వేరియంట్ల బారిన పడినవారిలో అంతగా కనిపించడం లేదని వైద్యులు చెబుతున్నారు.

**భారీగా పెరుగుతున్న కరోనా, దేశంలో పెహైఅలర్ట్..**

**ఆస్పత్రుల్లో హైఅలర్ట్**

కోవిడ్ బారినవారు నాలుగు రోజుల్లోనే కోలుకుంటున్నారని ఇండియా కరోనా ట్రాకర్ ఆధారంగా.. ఇండియా టుడే తన కథనంలో పేర్కొంది. హైదరాబాద్(తెలంగాణ)లో పేషెంట్ల కోసం ముందస్తుగా పరీక్ష చేసుకున్న ఓ వైద్యుడికి కోవిడ్ నిర్ధారణ అయ్యింది. అయితే ఆయన స్వల్ప జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత వైరస్ వ్యాప్తితో లక్షణాలు స్వలంగా ఉన్నాయని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికీ.. ముందస్తు జాగ్రత్తగా పలు రాష్ట్రాలు కోవిడ్-19 మార్గదర్శకాలను జారీ చేశాయి. మాస్క్ తప్పనిసరిగా ధరించాలని, శుభ్రత.. వ్యక్తిగత శుభ్రత పాటించాలని కోరుతున్నాయి. ఆసుపత్రులలో పడకలు, ఆక్సిజన్, మందులతో ప్రత్యేక వార్డులను సిద్ధం చేస్తున్నాయి. అయితే అధిక ప్రమాదం ఉన్నవారు (వృద్ధులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు) బూస్టర్ డోస్ వ్యాక్సిన్ తీసుకోవడం మంచిదని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.




## చల్లని కబురు..

తిరువనంతపురం: దేశంలో రైతులకు శుభవార్త. నైరుతి రుతుపవనాలు కేరళను తాకాయి. సాధారణం కన్నా 8 రోజులు ముందుగానే ఈ రుతుపవనాలు కేరళలో ప్రవేశించాయి. ఈ మేరకు వాతావరణ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. రుతు పవనాల ఎఫెక్ట్‌తో కేరళలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఇక, నైరుతి రుతుపవనాలు రాకతో ఇప్పటికే కేరళలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. కేరళ రాజధాని తిరువనంతపురంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. ఈదురు గాలుల కారణంగా భారీ వృక్షాలు విరిగిపడ్డాయి. దీంతో, మున్సిపల్ శాఖ సిబ్బంది రోడ్లపై విరిగిపడిన చెట్లను తొలగిస్తున్నారు.

## పాక్ సరిహద్దుల్లో విండోషేడ్స్ మూసి ఉంచాలి.. కీలక ఆదేశాలు



**న్యూఢిల్లీ:** రక్షణ శాఖ వైమానిక స్థావరాల్లో, మరీ ముఖ్యంగా పాక్‌తో సరిహద్దు ఉన్న పశ్చిమ భారత సరిహద్దుల వద్ద విమానాల టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో విండో షేడ్స్‌ను మూసివేయాలని వాణిజ్య విమానాలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ శనివారంనాడు కీలక ఆదేశాలు జారీ చేసింది. కిటికీలను వస్త్రంతో మూసి ఉంచటాన్ని విండో షేడ్స్ మూసి వేయడంగా వ్యవహరిస్తారు. విమానాలు 10 వేల అడుగుల పైకి వెళ్లేంత వరకూ, ల్యాండింగ్ సమయంలో అంతే ఎత్తుకు దిగిన తర్వాత ఈ నిబంధన వర్తిస్తుందని, ఎమర్జెన్సీ ఎగ్జిట్ కిటికీలకు మాత్రం ఈ నిబంధన వర్తించదని డీజీసీఏ ఆ ఆదేశాల్లో పేర్కొంది. విమానాల్లో రాకపోకలు సాగించే సమయంలో సైనిక స్థావరాల వద్ద ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీపై ఉన్న నిషేధం గురించి ప్రయాణికులను అప్రమత్తం చేయాలని కూడా డీజీసీఏ కోరింది. సెక్యూరిటీ ప్రోటోకాల్ దృష్ట్యా ఈ చర్యలు అనివార్యమని, వీటిని ఉల్లంఘిస్తే ఎదుర్కోవాల్సిన లీగల్ చర్యల గురించి కూడా ప్రయాణికులకు వివరాలించాలని విమానయాన సంస్థల నిర్వాహకులకు స్పష్టం చేసింది. డిఫెన్స్ ఎయిర్‌పోర్ట్‌ల నుంచి ఆపరేట్ చేస్తున్నప్పుడు సిబ్బంది భద్రత, సెక్యూరిటీ రిస్క్‌పై స్టాంటర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్‌ను అమలు చేయాలని ఆపరేటర్లకు డీజీసీఏ సూచించింది. ఆపరేషన్ సేఫ్టీతో పాటు ప్రయాణికులు తమకు తెలియకుండానే రక్షణ పరమైన సమాచారాన్ని షేర్ చేయకుండా నిరోధించేందుకు తాజా చర్యలు ఉపకరిస్తాయని పేర్కొంది. ముఖ్యంగా లెహ్, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, ఆదంపూర్, చండీగఢ్, బఠిండా, జైసల్మేర్, నల్, జోధ్‌పూర్, హిండన్, ఆగ్రా, కాన్పూర్, బరేలి, మహరాజ్‌పూర్, గోరఖ్‌పూర్, భుజ్, లోహెగావ్, గోవా (డాబోలిమ్), వైజాగ్‌లోని విమానాశ్రయాలు కచ్చితంగా ఈ ఆదేశాలను పాటించాల్సి ఉంటుందని తెలిపింది. ఇండియా, పాక్ ఉద్రిక్తతల నడుమ పలు సెన్సిటివ్ ఎయిర్ బేస్‌లతో సహా నార్త్, సెంట్రల్, వెస్టర్న్ ఇండియాలోని 32 విమానాశ్రయాలను ఇటీవల కొద్దికాలం మూసి

# అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది

**హైదరాబాద్:** మాజీ ముఖ్యమంత్రి, భారాస అధ్యక్షుడు కేసీఆర్‌కు కవిత లేఖ రాయడంపై ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ స్పందించారు. పార్టీ అధినేతకు లేఖ రాయడం తప్పేమీ కాదన్నారు. తమ పార్టీలో ప్రజాస్వామ్యం ఉందని, పార్టీ అధినేతకు సూచనలు చేయాలంటే లేఖలు రాయొచ్చని తెలిపారు. "అంతర్గత విషయాలు.. అంతర్గతంగా మాట్లాడితేనే మంచిది. అన్ని పార్టీల్లో కోవర్టులు ఉంటారు. సమయం వచ్చినప్పుడు కోవర్టులు వారంతట వారే బయటపడతారు"అని అన్నారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డిపై ధ్వజమెత్తారు. అధిష్ఠానానికి డబ్బులు ఇస్తూ సీఎం రేవంత్‌రెడ్డి పదవిని కాపాడుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్‌రెడ్డి మాటల సీఎం కాదని, మూటల సీఎం అని విమర్శించారు. "రేవంత్‌రెడ్డికి దిల్లీలో ఇద్దరు బాస్‌లున్నారు. ఒకరు రాహుల్ గాంధీ, మరొకరు మోదీ. ఈడీ ఛార్జిషీట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి పేరు ఉంది. దీనిపై రేవంత్, రాహుల్‌గాంధీ ఎందుకు స్పందించట్లేదు? ఈడీ ఛార్జిషీట్‌లో పేరున్న రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి. గతంలో ఆరోపణలు వచ్చిన సీఎంలు, కేంద్రమంత్రులు పదవుల నుంచి తప్పుకొన్నారు. గత మేలో తెలంగాణలో ఆర్‌ఆర్‌ఆర్ ట్యాక్స్ నడుస్తోందని ప్రధాని మోదీ అన్నారు. మరి దానిపై విచారణ ఎందుకు చేయట్లేదు? సీఎం రేవంత్‌రెడ్డిని కాపాడుతున్నది కేంద్ర ప్రభుత్వమే. సంక్షేమ పథకాలు అమలు చేయకుండా చేసిన అప్పులు ఎక్కడికి వెళు తున్నాయి?"అని ప్రశ్నించారు.



### రేవంత్ రాజీనామా చేయాల్సిందే.. బీజేపీ నేతలెందుకు స్పందించరు: కేటీఆర్

నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోందని సంచలన ఆరోపణలు చేశారు. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ..'ఓటుకు నోటు కుంభకోణం ఇంకా ఎవరూ మర్చిపోలేదు. ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు తెలంగాణ ఏటీఎంలా మారిపోయింది. ఎప్పుడు కావాలంటే అప్పుడు డబ్బులు పంపిస్తున్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గతంలో రేవంత్ రెడ్డిపై విమర్శలు చేశారు. పీసీసీ పదవి కోసం రేవంత్ రూ.50 లక్షలు ఇచ్చారని కాంగ్రెస్ నేతలే ఆరోపణలు చేశారు. ఇప్పుడు సీటుకు రూట్ కుంభకోణం బయటపడింది. రేవంత్ రెడ్డి వైఖరితో దేశవ్యాప్తంగా తెలంగాణ పరువు పోయింది. నేషనల్ హెరాల్డ్ కేసులో రేవంత్ రెడ్డి పేరు బట్టబయలైంది. రేవంత్ రెడ్డితో రాజీనామా చేయించి నిష్పక్షపాతంగా విచారణ చేయించాలి. రేవంత్ రెడ్డి తరచూ ఢిల్లీకి ఎందుకు వెళ్తున్నారో అర్థమవుతోంది. హస్తిన పెద్దల కాళ్లు పట్టుకోవడానికే రేవంత్ ఢిల్లీకి వెళ్తున్నారు. ఢిల్లీ బాసులకు రేవంత్ రెడ్డి వేల కోట్లు చందాలు ఇస్తున్నారు. లీడర్లు, కాంట్రాక్టర్లతో రేవంత్ దందాలు చేశారు. రేవంత్ జపాన? పర్యటనపై మాకు అప్పుడే సందేహాలు వచ్చాయి. యంగ్ ఇండియా పేరుతో దందా చేశారు. నేషనల్ హెరాల్డ్ కేసులో భారీ వసూళ్లను పాల్పడ్డారు. రేవంత్ రెడ్డి వ్యవహారంలో రాహుల్ గాంధీ ఎందుకు స్పందించడం లేదు. నీతి, నిజాయితీ ఉంటే రేవంత్ సీఎం పదవి నుంచి తప్పుకోవాలి. లేకుంటే కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి కుర్చీ నుంచి రేవంత్‌ను తప్పించాలి. మంత్రి పొంగులేటిపై ఈడీ దాడులు చేస్తే ఇప్పటి వరకూ బీజేపీ నేతలు స్పందించలేదు. వాల్మీకి స్కాంపై నోరు మెదపరు. సివిల్ సప్లయ్ స్కాంపై ఎలాంటి చర్యలు లేవు. బీజేపీకి నిజాయితీ ఉంటే ఈ స్కాంలపై స్పందించాలి. తెలంగాణలో ఎవరు ఎవరితో కుమ్మక్కు అవుతున్నారో ప్రజలు అర్థం చేసుకోవాలి. గవర్నర్‌ని కలిసి సీఎం అవినీతిపై చర్యలకు డిమాండ్ చేస్తాం. నెల రోజుల్లో చర్యలు తీసుకోకుంటే మా పార్టీ కార్యచరణ తీసుకుంటాం అని హెచ్చరించారు. ల యడ్యూరప్పపై విమర్శలు వస్తే రిజైన్ చేయాలని కర్ణాటక కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేయలేదా?. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ అని అందరికీ తెలుసు. డీకే శివకుమార్‌ను తొలగించాలని కర్ణాటకలో బీజేపీ నేతలు డిమాండ్ చేస్తున్నారు. కానీ, తెలంగాణలో మాత్రం బీజేపీ నేతలకు ఏమైంది?. హెరాల్డ్ కేసుపై రేవంత్ ఎందుకు స్పందించలేదు?. బీజేపీ నాయకత్వం కాంగ్రెస్ నేతలను కాపాడుతోంది. బీజేపీ నేతలకు దమ్ముంటే రేవంత్ వ్యవహారంపై వెంటనే స్పందించాలి' అని డిమాండ్ చేశారు.

# గులాబీలో కోవర్టులు?

**హైదరాబాద్ :** పార్టీలో కోవర్టులు ఉన్నారంటూ కవిత చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. కేసీఆర్ చుట్టూ దెయ్యాలున్నాయని? వాటి వల్లే పార్టీకి నష్టమంటూ కుండబద్ధలు కొట్టారు. తనపై కుట్ర చేశారని.. అందులో భాగంగానే లేఖను లీక్ చేశారని ఆరోపించారు. అయితే కవిత ఎవర్నీ ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారనేది హాట్ టాపిక్ గా మారింది. "ఎల్కతుర్తి సభ తర్వాత రెండు వారాల క్రితం పార్టీ అధినేత కేసీఆర్‌కు లేఖ రాశా. అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావడం లేదు. కేసీఆర్ కుమార్తెనైన నేను రాసిన లేఖ లీక్ అయింది. దీన్ని బట్టి పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నా పరిస్థితే ఇలా ఉంటే మిగిలిన వారి పరిస్థితేంటి? నా లేఖ లీక్ వెనుక ఎవరో ఉండి ఉండొచ్చు"? ఇవి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత చేసిన తాజా వ్యాఖ్యలు?! లేఖ రాసింది నిజమేనని స్పష్టం చేసిన ఆమె?. పార్టీలో కోవర్టులు ఉన్నారని? కేసీఆర్ చుట్టు దెయ్యాలున్నా యని ఆరోపించారు. అయితే కవిత చేసిన ఈ వ్యాఖ్యలు? పార్టీలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి.అంతర్గతంగా రాసిన లేఖ ఎలా బయటికి వచ్చిందో అర్థం కావటం లేదని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. లేఖ లీక్ వెనక కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. కవిత చేసిన ఈ ఆరోపణలతో అనేక అంశాలు తెరపైకి వస్తున్నాయి. అసలు కవిత లేఖను నేరుగా కేసీఆర్ కు ఇచ్చారా?? లేక ఎవరితోనైనా పంపారా..? అన్న ప్రశ్న ప్రధానంగా తెరపైకి వస్తోంది. అంతేకాదు రాసిన లేఖ కేసీఆర్ కు చేరినప్పటికీ? బయటికి లీక్ చేసిందెవరు?? చేయాల్సిన అవసరం ఏం వచ్చిందన్న చర్చ జరగుతోంది.పార్టీ అధినేతకు సొంత కుమార్తె కవిత అంతర్గతగా రాసిన లేఖ బయటికి రావటమంటే చిన్న విషయం కాదు. ఇదే అనుమానాన్ని కూడా కవిత కూడా వ్యక్తం చేశారు. తనకే ఇలాంటి పరిస్థితి ఉంటే? మిగిలిన వారి పరిస్థితేంటి అని ప్రశ్నించారు. కుట్రలు కుతంత్రాలు జరుగుతున్నాయని ముందుగానే చెప్పానని?అందులో భాగంగానే ఇదంతా జరిగిందని కూడా వ్యాఖ్యానించారు. లేఖ బహిర్గతం కావడంపై పార్టీలో ఉన్న అందరం ఆలోచించుకోవాల్సిన విషయమంటూ హితవు పలికారు.సొంత పార్టీలోని నేతలే కుట్రలు చేస్తున్నారని కవిత ఆరోపించటం సంచలనంగా మారింది. అంతే కాదు కేసీఆర్ చుట్టు కొన్ని దెయ్యాలున్నాయని అన్నారు. ఈ కామెంట్స్ పార్టీలో ప్రకంపనలు సృషిస్టున్నాయి. అధికారం కోల్పోయిన తర్వాత? కేసీఆర్ ఫామ్ హౌస్ కేంద్రంగానే రాజకీయాలు చేస్తున్నారు. సందర్భాన్ని బట్టి తెలంగాణ భవన్ లేదా నందినగర్ లోని తన నివాసానికి వస్తున్నారు. పైగా కేసీఆర్ చుట్టూ అతికొద్ది మంది నేతలే ఉంటారు. వీరిలో పార్టీలోని నేతలతో పాటు కుటుంబ సభ్యులు కూడా ఉన్నారు. వీరిలో ఎవర్నీ ఉద్దేశించి? కవిత వ్యాఖ్యలు చేశారనేది అతిపెద్ద ప్రశ్నగా మారింది.తాజా పరిణామాల నేపథ్యంలో కవితపై నిజంగానే సొంత పార్టీ నేతలు కుట్ర చేశారా?? అన్న చర్చ గట్టిగా జరుగుతోంది. కవిత ఆరోపిస్తున్నట్లు కేసీఆర్ చుట్టు ఉన్న దెయ్యలెవరు..? లేఖను బయటపెట్టిన కోవర్టులెవరు..? కవితను టార్గెట్ చేయాల్సిన అవసరం ఎందుకు వచ్చిందనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. కవిత వ్యాఖ్యల నేపథ్యంలో? గులాబీ బాస్ కేసీఆర్ రియాక్షన్ ఎలా ఉండబోతుందనేది కూడా ఉత్కంఠను రేపుతోంది?! కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీలో ఎమ్మెల్సీ కవిత తీరు కూడా చర్చనీయాంశంగానే ఉంది. బీసీ అజెండాతో పలు కార్యక్రమాలను నిర్వహిస్తూ ముందుకెళ్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ జెండా కాకుండా?. కవిత కేంద్రంగానే ఇదంతా నడుస్తోంది. జిల్లా పర్యటనలు చేస్తూ తమ మార్క్ ను చూపించే ప్రయత్నం చేస్తున్నారు. సామాజిక తెలంగాణ సాధించుకోలేపకపోయామంటూ చేసిన వ్యాఖ్యలు తీవ్రస్థాయిలో చర్చనీయాంశంగా మారిన సంగతి తెలిసిందే.కొద్దిరోజుల కిందట మీడియాతో మాట్లాడిన కవిత? తనపై కుట్రలు చేస్తున్నారంటూ కూడా మాట్లాడారు. వాళ్లెవరో తనకు తెలుసని? టైమ్ వచ్చినప్పుడు బయటపెడతానంటూ వార్నింగ్ కూడా ఇచ్చారు. తనపై జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఖండించాల్సిన బాధ్యత పార్టీపై కూడా ఉందంటూ ఆవేదనను వ్యక్తపరిచేలా మాట్లాడారు. అయితే కవిత?. పార్టీలోని ఒక్కరిద్దరూ నేతలను ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే విషయాన్ని పార్టీ అధినేత కేసీఆర్ దృష్టికి కూడా తీసుకెళ్లారని తెలుస్తోంది..!ఎమ్మెల్సీ కవిత తీరు చూస్తుంటే పార్టీలోని పరిస్థితులపై ఆమె తీవ్రమైన అసంతృప్తితో ఉన్నారనే విశ్లేషణలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవలే ఆమె చేస్తున్న వ్యాఖ్యలతో పాటు తాజాగా లేఖ లీక్ వంటి అంశాలు ఇందుకు బలం చేకూరుస్తున్నాయని చెప్పొచ్చు. పార్టీ నుంచి తనని సైడ్ చేస్తున్నారనే భావన ఆమెలో బలంగా ఉన్నట్లు కనిపిస్తోంది. పార్టీలో తన ప్రియారిటీని తగ్గించే పరిణామాలు కనిపిస్తున్నాయనే భావనలో కూడా కవిత ఉన్నట్లు తెలుస్తోంది?! ఏది ఎలా ఉన్నా తమ నాయకుడు కేసీఆరే అని? ఆయన నాయకత్వమే తెలంగాణకు మేలు జరుగుతుందనే విషయం స్పష్టం చేయటంతో?ఆమెకు మరో ఆలోచన లేదనే విషయం కూడా చెప్పకనే చెప్పేసింది?!

# పాపం.. జీవనరెడ్డికి కష్టాలు

**కరీంనగర్ :** కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉన్న జీవన్ రెడ్డికి కష్టాలు ఇప్పట్లో తొలిగేటట్లు కనిపించడం లేదు. జీవన్ రెడ్డికి పదవులు దక్కే అవకాశాలు కనిపించడం లేదు. అలాగని ఆయన పార్టీలో కామ్ గా కూర్చుని ఉండే అవకాశాలు కూడా అంతే కనిపించడం లేదు. జగిత్యాల కాంగ్రెస్ పార్టీకే ఇది పరిమితమయిందనుకుంటే పొరపాటు. అసలు సీనియర్ నేతలకు కాంగ్రెస్ లో పదవులు దక్కుతాయా? అన్న అనుమానం జీవన్ రెడ్డిని చూసిన వారికి ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. సుదీర్ఘకాలంగా, పార్టీ అధికారంలో లేనప్పుడు కూడా కాంగ్రెస్ జెండాను వదలకుండా పోరాడిన ఈ నేతను ఇలా చులకన చేసిచూడటమేంటన్న కామెంట్స్ సోషల్ మీడియాలో బాగా కనిపిస్తున్నాయి... సీనియర్ నేత జీవన్ రెడ్డి గతంలో తన ప్రధాన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురి కావడంతో మీకో దండం.. మీ పార్టీకో దండం అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ఆయన ఎంత ఫ్రస్టేషన్ కు లోనవుతున్నారో అర్థమవుతం?ది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తాను ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, అయినా పార్టీ కోసం భరిస్తూ వస్తున్నానని జీవన్ రెడ్డి తెలిపారు. జీవన్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు. కొన్ని దశాబ్దాలుగా ఆయన కాంగ్రెస్ లో కీలక నేతగా కొనసాగుతున్నారు. దాదాపు నలభై ఏళ్ల నుంచి ఆయన రాజకీయాల్లో ఉన్నారు. తొలుత టీడీపీ నుంచి ఆయన రాజకీయ ప్రస్థానం ప్రారంభమయినా తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరి ఆయన కొనసాగుతున్నారు. జగిత్యాల నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన సంజీవ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్న నాటి నుంచి జీవన్ రెడ్డి లో అసహనం పెరిగింది. పార్టీ తనకు అన్యాయం చేస్తుందన్న భావనకు వచ్చినట్లే కనపడుతుంది. నాడే రాజీనామాకు సిద్ధపడిన జీవన్ రెడ్డి హైకమాండ్ పెద్దలు సముదాయించారు. ఢిల్లీపెద్దలు ఫోన్ చేసి మరీ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దంటూ నచ్చచెప్పారు. తనకు కేబినెట్ లో స్థానం లభిస్తుందని భావించినా పార్టీ హైకమాండ్ కానీ, ఇక్కడ నేతలు కానీ పట్టించుకోక పోవడం జీవన్ రెడ్డిని మనస్తాపానికి గురి చేసినట్లయింది. పార్టీలో పెద్దగా యాక్టివ్ గా కనిపించడం లేదు. అదే సమయంలో జగిత్యాలలోనే ఉంటూ అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధమయినట్లే కనపడుతుంది.. బీఆర్ఎస్ లోకి జీవన్ రెడ్డి వెళతారని గతంలో ప్రచారం జరిగినప్పటికీ అందులో నిజం లేదని చెబుతున్నారు. కాంగ్రెస్ లోనే ఉంటూ తేల్చుకోవడానికి జీవన్ రెడ్డి సిద్ధమయ్యారని కనిపిస్తుంది. ఇటీవల జగిత్యాల పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి శ్రీనివాసులురెడ్డి జీవన్ రెడ్డి కొన్ని వినతి పత్రాలు ఇచ్చారు. నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వాటిని తీసుకున్న పొంగులేటి జీవన్ రెడ్డిని ఆలింగనం చేసుకునేందుకు ప్రయత్నించగా జీవన్ రెడ్డి సున్నితంగా తప్పుకున్నారు. "ఇది మీ ప్రభుత్వం అని, మీరు పాలించుకోండి" అంటూ జీవన్ రెడ్డి అక్కడి నుంచి కామ్ గా వెళ్లిపోయారు. ఇది కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశమైంది

## 'బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది'

-మొదటిపేజీ తరువాయి

డైవర్ట్ చేసేందుకే తమపై ఆరోపణలు చేశారన్న మహేష్ గౌడ్.. పది సంవత్సరాల బీఆర్ఎస్ తప్పిదాలను కవిత ఎత్తి చూపిందన్నారు. బీఆర్ఎస్ తప్పిదాలన్ని ప్రజలకు అర్థమవుతున్నాయి. కాళేశ్వరం అవినీతిలో కేసీఆర్‌కు నోటీసులతో.. కేటీఆర్ భయపడుతున్నాడు. బీఆర్ఎస్‌కు, బీజేపీకి స్పష్టమైన అవగాహన ఉన్నట్లు కవిత వ్యాఖ్యలు స్పష్టం చేస్తున్నాయి. బీఆర్ఎస్ మూడు ముక్కలు కాబోతుంది కవిత, కేటీఆర్ మధ్య పోటీ తీవ్రం కావడంతో అదను కోసం హరీష్ రావు ఎదురుచూస్తున్నారు. దిక్కుతోచని స్థితిలో కేసీఆర్ ఫామ్ హౌస్‌కి పరిమితమయ్యారు" అంటూ మహేష్ గౌడ్ విమర్శలు గుప్పించారు. "కేసీఆర్ చుట్టూ ఉన్న దెయ్యాలు ఎవరో ప్రజలకు తెలియాలి. పదేళ్ల అవినీతిలో పంపకాల్లో వచ్చిన తేడాతోనే.. కవిత జెండా ఎగరవేసినట్లు అర్థమవుతుంది. భవిష్యత్తు తెలంగాణ రాజకీయ ముఖచిత్రంలో బీఆర్ఎస్ ఉండదు" అంటూ మహేష్ గౌడ్ వ్యాఖ్యానించారు.

## తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలి

-మొదటిపేజీ తరువాయి



అనుమతుల ప్రక్రియ పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానికి విజ్ఞప్తి చేశారు. ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగంలో భూసేకరణకు 50 శాతం వరకు తెలంగాణ ప్రభుత్వం కూడా భరించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డుకు సమాంతరంగా గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ నిర్మాణానికి కూడా సహకరించాలని కోరారు. హైదరాబాద్ సమీపంలో ఏర్పాటు చేసే డ్రైపోర్టును మచిలీపట్నం పోర్టుకు అనుసంధానిస్తూ.. గ్రీన్ ఫీల్డ్ రహదారితో పాటు... గ్రీన్‌ఫీల్డ్ రైల్వేలైన్ కూడా మంజూరు చేయాలని కోరారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి చొరవ చూపాలని ప్రధానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. సెమీ కండక్టర్ ప్రాజెక్ట్‌కు అనువైన, అవసరమైన భూమి తెలంగాణలో ఉందని, నైపుణ్యమైన మానవ వనరులు కూడా తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకమని వివరించారు. రక్షణ రంగ ఉత్పత్తుల తయారీ కోసం ప్రభుత్వ, ప్రైవేటు రంగ, ఎంఎస్‌ఎంఈలో ప్రాజెక్టులు నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహం ఇవ్వాలని కోరారు. ఇందుకు అవసరమైన అనుమతులు వేగంగా ఇచ్చేలా తగిన ఆదేశాలు ఇవ్వాలని అన్నారు. వచ్చే ఏడాది డిఫెన్స్ ఎక్స్‌పోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని ప్రధానికి ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. రక్షణ రంగ ఎంఎస్‌ఎంఈలకు ఆర్థిక ప్రోత్సాహకాలు ఇవ్వాలని ప్రధాని మోదీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు.

### ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం..

ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన ఎన్డీఏ ముఖ్యమంత్రులు, ఉపముఖ్యమంత్రుల సమావేశం రేపు (ఆదివారం) జరుగనుంది. అశోకా హెూటల్‌లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు ఈ సమావేశం జరుగనున్నది. ఈ సమావేశంలో జేపీ నడ్డా, అమిత్ షా, రాజ్‌నాథ్‌సింగ్‌తో సహా పలువురు కేంద్ర మంత్రులు, ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా పాల్గొననున్నారు. ముందుగా నిర్ణయించిన కార్యక్రమాలు ఉండటంతో ఎన్డీఏ ముఖ్యమంత్రుల సమావేశానికి తాను హాజరుకావడం లేదని బీజేపీ పెద్దలకు సీఎం చంద్రబాబు సమాచారం ఇచ్చారు. ప్రధాని మోదీ మూడో టర్మ్‌లో ఎన్డీఏ ఏడాది పాలన, ఆపరేషన్ సిందూర్, దేశభద్రత , కాంగ్రెస్ విమర్శలను తిప్పికొట్టడం తదితర అంశాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు.

## సిస్టర్ స్ట్రోక్‌తోనే కేటీఆర్ అలా మాట్లాడారు: మంత్రి సీతక్క



**హైదరాబాద్:** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఉద్దేశించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు తాజాగా చేసిన వ్యాఖ్యలపై మంత్రి సీతక్క స్పందించారు. గోబెల్స్ ప్రచారంలో కేటీఆర్ ను మించిన వారే లేరని కౌంటర్ ఇచ్చారామె. శనివారం మం?త్రి సీతక్క మీడియాతో మాట్లాడుతూ.. "కవిత చెప్పిన దెయ్యం కేటీఆరే. సిస్టర్ స్ట్రోక్(%ూఅర్‌వతీ =ూతీశీవ%)తో కేటీఆర్ చిన్న మెదడు చిట్లింది. కాళేశ్వరంలో కమీషన్లు తిన్నప్పుడు లేని భయం.. కమిషన్ ముందు హాజరయ్యేటప్పుడు ఎందుకు?. అబద్ధాల పునాదులపై బీఆర్ఎస్ నడుస్తోంది. రాహుల్ గాంధీ(%=ుష్ట్రబశ్రీ +ుఅస్త్రఱ%) గురించి మాట్లాడే స్థాయి కేటీఆర్‌కు లేదు" అని అన్నారామె.

### అటవీ అధికారులు ప్రజలకు సహకరించాలి

అటవీ శాఖ కఠిన నిబంధనల వల్ల ఉమ్మడి అదిలాబాద్, వరంగల్ జిల్లాల్లో అటవీ సమీప గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. "ప్రజల తరఫున వారి సమస్యలను ఎమ్మెల్యేలు మా దృష్టికి తీసుకొస్తున్నారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారాలు చూపించాలనే ఉద్దేశంతో అటవీ శాఖ, పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, రోడ్లు భవనాల శాఖ, ఐటీడీఏ శాఖలతో ఈరోజు సమన్వయ సమావేశాన్ని ఏర్పాటు చేశాం. ఈ భేటీలో క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను విస్తృతంగా చర్చించి ఓ మార్గం చూపిస్తాం. అటవీ ప్రాంతాల్లోనీ ప్రజల అభివృద్ధికి అటవీశాఖ అధికారులు మానవీయ కోణంలో సహకరించాలి. కనీస సౌకర్యాలు కల్పించాలి" అని అన్నారామె.

## కనిష్ఠం రూ.11.. గరిష్ఠం రూ.69

**హైదరాబాద్ సిటీ:** నగరంలోని మెట్రో రైలు(%వీవ్‌తీశీ =ుఅశ్రీ%)లో సవరించిన టికెట్ చార్జీలు శనివారం నుంచి అమలులోకి వస్తున్నాయి. ఇటీవల పెంచిన టికెట్ ధరలపై 10 శాతం తగ్గిస్తున్నట్లు ఎల్అండ్‌టీ సంస్థ ప్రకటించింది. అయితే, పదిశాతం తగ్గింపును స్లాబులన్నింటిలోనూ చూపించకుండా టికెట్ కొనుగోలు సమయంలో చిల్లర సమస్యను సాకుగా చూపిస్తూ రౌండప్ పేరుతో ప్రయాణికులపై కొంత అదనపు భారాన్ని మోపింది. ఫేర్ ఫిక్సేషన్ కమిటీ (ఎఫ్ఎఫ్?సీ) సిఫారసుల ఆధారంగా ఎల్అండ్‌టీ సంస్థ తొలుత కనిష్టం రూ.2, గరిష్టం రూ.16 వరకు టికెట్ల రేట్లను పెంచింది. ఈనెల 17నుంచి ఇవి అమలులోకి తీసుకొస్తామని ప్రకటించింది. అయితే, ప్రయాణికులు, వామపక్ష పార్టీల నాయకుల నిరసనల నేపథ్యంలో సంస్థ అధికారులు పెంచిన రేట్లపై 10శాతం తగ్గిస్తామని, ఈనెల 24 (శనివారం) నుంచి అమలులోకి వస్తుందని శు క్రవారం వెల్లడించింది.

10 శాతం తగ్గింపుతో..

10శాతం తగ్గింపు తర్వాత పొందుపరిచిన టికెట్ చార్జీలను అధికారులు తాజాగా వెల్లడించారు. ఇందులో కనిష్ఠంగా రూ.11, గరిష్ఠంగా రూ.69 ధరను చూపించారు. ఇటీవల ప్రకటించిన స్లాబుల్లోని రేట్లను తగ్గించామని, ప్రయాణికులు తమకు సహకరించాలని కోరారు.

# వృత్తిపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆత్మహత్య పరిష్కారం కాదు

**విద్యావేత్త అయి ఉండి కుల వృత్తిని నమ్ముకున్న వరదాచారి ని కోల్పోవడం బాధాకరం**

**మాజీ జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి**

**స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు గోపీనాథ్**



**అగ్నిధారా న్యూస్ వనపర్తి జిల్లా:** వృత్తిపరంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఆత్మహత్యలనేవి మన సమస్యలకు పరిష్కారం కావని వనపర్తి స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షులు కొండోజు గోపీనాథ్ అన్నారు. శనివారం ఇటీవల మరణించిన స్వర్ణకారుడు వరదాచారికి నివాళులర్పిస్తూ స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో సంస్మరణ సభ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జెడ్పీ చైర్ పర్సన్ లోక్ నాథ్ రెడ్డి హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యావిత్తయిన వరదాచారి కులవృత్తిని నమ్ముకుని స్వర్ణకారుడుగా మంచి పేరు పొందాడని ఆయన మరణ వార్త చాలా బాధ కలిగించిందని అన్నారు. అనంతరం మాజీ స్వర్ణకార అధ్యక్షుడు గోపీనాథ్ మాట్లాడుతూ మారుతున్న ప్రపంచీకరణ లో భాగంగా , ఆధునిక పారిశ్రామిక విప్లవంలో భాగంగా అధునాతన డిజైన్ల ప్రచారమాయలో భాగంగా అంతర్జాతీయ నగల షోరూంల తాకిడికి మన స్వర్ణకార వృత్తి అన్యాయమైపోతోన్న మాట వాస్తవం మారుతున్న వృత్తి ఆధునికతతో మనం కూడా మార్పుకు సిద్ధం కావాలని ఆర్థికంగా ఆగమైపోయి ఉన్న పరిస్థితుల్లో వెంటనే ఏమి చేయాలో తోచదు కావచ్చు, ఆత్మస్థైర్యం,ఆత్మాభిమానం దెబ్బతిని ,సమాజంలో ,బంధువులలో జీవితం చిన్నతనం అవుతదేమోననే ఆందోళనలో పడి ఏమైపోతమో అనే పిచ్చి ఆలోచనలు మొదట మానేద్దాం బతికి ఉంటె ఏదైనా ఆలోచన చేసి సాధించగలం మనతోబాటు మనపై ఆధారపడిన మన భార్య పిల్లలు, పెద్దల బతుకులేమైపోవాలని స్వర్ణకారుల ఆత్మహత్యలు మన వృత్తి జీవితాల సమస్యలకు పరిష్కారం కానే కావు,బతికి ఉండి సాధిద్దాం కేవలం చేతివృత్తుల కులాలను ఓట్లపరంగా చూసె నియంత ప్రభుత్వాల దొంగ నీతిని నిలదీద్దాం కులవృత్తులకు పెద్దపీట అని చిన్న పీట కూడా వేయని ప్రభుత్వాలను నిలదీద్దాం బతికి సాధించుకుందాం, ఇలా ఆందోళనలు చెందుతున్న ప్రతీ ఒక్క స్వర్ణకారులను చేతులు జోడించి వేడుకుంటున్నాం ఆత్మహత్యల దిశగా కాకుండా మన కుటుంబాల భవిష్యత్ గురించి బతుకుదాం అని గోపీనాథ్ అన్నారు.

## ఈనెల 26న పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

**ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సభను విజయవంతం చేయాలి**

**ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలంలో మధ్యాహ్నం 2:00 గంటలకు) రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బట్టీ విక్రమార్క తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామ పంచాయతీలో బహిరంగ సభలో పాల్గొననున్నారు అని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు అనంతరం కొత్తగా (08) 33.11 కె వి సబ్ స్టేషన్లకు శంకుస్థాపన రాను చేయనున్నారు అని, వారితోపాటు మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎంపీ డాక్టర్ మల్లు రవి ఏఐసీసీ ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాల ఎమ్మెల్యేలు, రంగారెడ్డి జిల్లా డి సి సి అద్యక్షులు నర్సింహ్మా రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి పాల్గొననున్నారు.కావున నియోజకవర్గంలోని మండలాల, గ్రామాల ముఖ్య నాయకులు, అభిమానులు, కార్యకర్తలు,పత్రికా ప్రతినిధులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## గండీడ్ మండల కేంద్రంలో ఐదవ రోజు టీచర్ ట్రైనింగ్ విజయవంతం




**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్/గండీడ్:** మండలం బాలుర ఉన్నత పాఠశాలలో 5 రోజుల టీచర్స్ ట్రైనింగ్‌లో మండలంలోని అన్ని ప్రాథమిక పాఠశాలల మరియు ప్రాథమికోన్నత పాఠశాలల టీచర్లు,ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్స్ అందరు పాల్గొని ట్రైనింగ్ ను విజయవంతం చేయడం జరిగింది. ఆర్.పి లను విద్యాధికారి శాలువలతో సన్మానం చేశారు. తర్వాత విద్యాధికారిని ఉపాధ్యాయ సంఘాల నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల విద్యాధికారి ఆర్.జనార్ధన్, డి.ఆర్.పి నోమేశ్వర్ రెడ్డి, డి.సంజీవ రెడ్డి, రెడ్డిపల్లి సంజీవ రెడ్డి, మహిపాల్ రెడ్డి,కృష్ణారెడ్డి, దయనంద్,కుర్మయ్య, శ్రీనివాస్, రవీందర్ పి.ఆర్.టి.యు మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, టి.ఎస్.యు.టి.ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, టి.జి.యు. ఎస్ మండల అధ్యక్షుడు రవీందర్, సి.పి.ఎస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ద్వాదశ దినకర్మ మహోత్సవంలో పాల్గొని చిత్రపటానికి నివాళులు

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండల కేంద్రంలో నాగర్ కర్నూలు జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రచార కార్యదర్శి పత్రికా విలేకరి మిరియాల రాజయ్య మాతృమూర్తి మిరియాల కమలమ్మ ద్వాదశ దినకర్మ మహోత్సవంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని కమలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో, మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పిఎసిఎస్ డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, సురేందర్ రెడ్డి, అలీ సబ్, రషీద్, టిఆర్ఎస్ నేతలు మాజీ ఎంపీపీ పుట్టారామిరెడ్డి, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, చంద్రమోహన్ రెడ్డి, జోగయ్య, తిరుమల రావు, శ్రీనివాస్ రెడ్డి తో పాటు అధికారులు తాసిల్దార్ కార్తీక్ కుమార్, ఆర్యవైశ్యులు సంఘ సేవకులు పాపిశెట్టి రాము, శ్రీను నాయక్, పత్రికా విలేకరులు పూరి రమేష్, బొమ్మిశెట్టి శ్రీనివాస్, పురుషోత్తం రెడ్డి, కరుణాకర్ గౌడ్, శ్రీనివాస్ తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## కవిత లేఖ కి కాంగ్రెస్ పార్టీ కి సంభందించి ఎలాంటి ప్రమేయం లేదు

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, కవిత రాసిన లేఖ కాంగ్రెస్ ఏదో చేసినట్లు ఆ పార్టీ వాళ్ళు మాట్లాడుతున్నారు,అని కాంగ్రెస్ పార్టీ ఏదో లీక్ చేసింది అని చెప్పడం ఆశ్చర్యం కల్గిస్తుంది.అని అది బిఆర్ఎస్ అంతర్గత రాజకీయ సంక్షోభం అయ్యిండొచ్చు,అని, టిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత రాసిన లేఖ కు గాని కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి ప్రమేయం లేదని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. అంతర్గత ప్రజాస్వామ్యం లేని బిఆర్ఎస్.కేసీఆర్ తో అంతర్గత అంశాలు కవిత చెప్పుకోలేనంత గ్యాప్ వచ్చింది, కనీసం సొంత కూతురికి సమయం ఇవ్వని కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏ విధంగా సమయం ఇస్తాడో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలి.బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు, తండ్రికి కూడా తన నిర్ణయాలను నేరుగా చెప్పలేని స్థితి ఎందుకు కేటీఆర్, హరీశ్ రావుకు కూడా అదే పరిస్థితి ఉందా కేసీఆర్ ప్రజలను కలవడు. అసెంబ్లీకి రాడు సొంత వాళ్ళను కలవడు..ఇదీ బీఆర్ఎస్ పరిస్థితి.కొన్ని రోజుల నుండి కవిత వివిధ వేదికలపై చేస్తున్న ప్రకటనలకు ప్రతిరూపం గా లేఖలోని అంశాలు కనిపిస్తున్నాయి.వరంగల్ సభ బీఆర్ఎస్ లోని కుటుంబ నాయకుల మధ్య అంతరాన్ని పెంచి.నెం 02 కోసం పోరాటం మొదలైంది.టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ మారక బీజేపీ తో కొనసాగిస్తున్న స్నేహం,బీజేపీ, బీఆర్ఎస్ లో మూడు ముక్కలాట అంతర్గత పోరు కొనసాగుతుంది.ఈ తరహా రాజకీయాలని కాంగ్రెస్ ఎప్పుడూ ప్రోత్సహించదు, ఇటువంటి దుర్గతి కాంగ్రెస్ కు లేదు అని మండల అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి అన్నారు.

## రక్తదాన శిబిరం ప్రారంభించిన ఎస్ఎల్ మురళీకృష్ణ.



**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా :**ఆపరేషన్ సింధూర్ విజయోత్సవాని పురస్కరించుకొని భారతదేశంలోనే మొదటి రక్తదాన శిబిరం యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశామని యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు తెలిపారు. శనివారం ఖిల్లా గణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ముఖ్యఅతిథి ఎస్ఎల్ మురళీకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట దేశంలోనే ఖిల్లా గణపురం మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసిన యువశక్తి ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధును రక్తదాన శిబిరానికి సహకరించిన యువకుల్ని అందరినీ అభినందించారు. కాగితాల మధు మాట్లాడుతూ జననీ కంటే జన్మభూమి గొప్పది ఎంతోమంది జవాన్ లు దేశ భద్రత కోసం వాళ్ళ ప్రాణాల్ని తృణంగా పెట్టేస్తున్నారు అలాంటి జవాన్లకు ఏదైనా ఆపద వస్తే రక్తం ఇచ్చి ప్రాణాల్ని కాపాడడానికి భారతదేశ యువత సిద్ధంగా ఉంది అని తెలిపారు.ఆగారం ప్రకాష్ మాట్లాడుతూ బ్లడ్ డొనేషన్ అనేది ఒక నిండు ప్రాణాన్ని కాపాడుతుంది. అవసరం వచ్చినప్పుడు యువకులందరూ బ్లడ్ డొనేషన్ చేయడానికి సిద్ధంగా ఉండాలని తెలిపారు. అనంతరం 45యూనిట్ల రక్తాన్ని సేకరించి ఇండియన్ రెడ్ క్రాస్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ ఎల్ మురళీకృష్ణ, ఫౌండేషన్ ఫౌండర్ కాగితాల మధు, ఆగారం ప్రకాష్, బుచ్చిబాబు గౌడ్, మహేందర్, మునగాల బాబు యువకులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

**జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ జి వెంకటేశ్వర్లు**



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**వరి కొనుగోలు కేంద్రాల్లో కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు ఆదేశించారు.శనివారం పెబ్బర్ మార్కెట్ యార్డు, చెలిమిళ్ళ, వెంకటాపూర్, అయవారిపల్లి వరి కొనుగోలు కంద్రాలను అదనపు కలెక్టర్ సందర్శించారు.వరి కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలని, తేమ శాతం సరిగ్గా వచ్చిన వడ్లను తూకం చేసి సిద్ధంగా ఉంచాలన్నారు. లారీలు వచ్చిన వెంటనే ధాన్యాని మిల్లులు, గోదాములకు తరలించాలని నిర్వాహకులను ఆదేశించారు.అకాల వర్షాలు పడుతుండటంతో వడ్లు తడచిపోకుండా టార్పాలిన్ కప్పాలని నిర్వాహకులను ఆదేశించారు. ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రతి కొనుగోలు కేంద్రానికి లారీలు ప్రతిరోజూ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్వహణ పై నిర్లక్ష్యంగా ఉన్న శ్రీరంగాపూర్ కొనుగోలు కేంద్రం సి.ఇ.ఒ కు, ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ కు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని ఆదేశించారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన సమతా సైనికులు



**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం నందులపల్లి కి చెందిన పీహెచ్డీ స్కాలర్స్ డాక్టర్ శివ – వరలక్ష్మి లకు శనివారం మంచిర్యాల జిల్లాలోని బీమా గార్డెన్ లో వివాహ మహోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్ తమ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో,పిల్లాపాపలతో,సుఖసంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ముందుకు సాగుతూ దంపతులిద్దరూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు దుర్గం విశ్వనాథ్, గూడూరు లవన్ కుమార్, దుర్గం శంకర్ తదితరులు పాల్గొన్నారు

## మోహన్ రెడ్డి మరణం బాధాకరం విషాదకరం

**ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన మోహన్ రెడ్డి తుక్కుగూడ రాంకీ విల్లలోని వారి నివాసంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసానికి చేరుకొని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియపరుస్తూ వారి పార్దవాదేహానికి నివాళు ఆర్పించి,కుటుంబ సభ్యులకు అండగా ఉంటానని భరోసా కల్పించారు.

## సింగరేణి సంస్థ కార్పోరేట్ జి.ఎం మధుసూదన్, మందమర్రి ఏరియాలో పర్యటన..



**అగ్ని ధార న్యూస్, మందమర్రి మండలం మే 24** సింగరేణి సంస్థ కార్పొరేట్ జి.ఎం (ఐ పీ ఎం) మధుసూదన్ మందమర్రి ఏరియాలో పర్యటించారు.ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ తో ముందుగ సమావేశమై ఉత్పత్తి,ఉత్పాదకత, పై చర్చించారు.జి.ఎం గా..పదవి బాధ్యతలు స్వీకరించిన మొట్టమొదటిసారి ఏరియాకు విచ్చేసిన మధుసూదన్ ని జి.ఎంతో పాటు,ఇతర అధికారులు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో.. ఎస్.ఓ.టు జి.ఎం విజయ ప్రసాద్,ఏరియా ఇంజనీర్ వెంకటరమణ,పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్,ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,డీజీఎం ఎఫ్ఎం దే ఆర్ వి ఎస్ ఆర్ కె ప్రసాద్,సివిల్ ఎస్ ఇ రాము, పర్చేస్ అధికారి బాబు, పాల్గొన్నారు.

## గృహ ప్రవేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే:



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం సిద్దిపల్లె గ్రామంలో భీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ...

## ర్యాంక్ సాధించిన విద్యార్థి:



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** 2025-2026 విద్యా సంవత్సరం లో తెలంగాణ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రవేశం కోసం ఈ నెల13 వ తారీఖు న జరిగిన టీఎస్ పాలీసెట్ 2025-26 ప్రవేశ పోటీ పరీక్ష జరుగగా శనివారం విడుదలైన ఫలితాలలో కమాన్పూర్ మండలంలోని జూలపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి వైద్య శ్రీవరుణ్ రాష్ట్రస్థాయి ర్యాంక్ (182) సాదించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుజాత ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించడం జరిగింది.

## మేర కుల సంఘం జేఏసీ రాష్ట్ర నాయకులు కర్నే రాజు మృతి తీరని లోటు

**మేరకుల సంఘం పెద్దపల్లి జిల్లా కన్వీనర్ గూడూరు లవన్ కుమార్**



**అగ్ని ధారన్యూస్,( రామగుండం):** మేరకుల సంఘం రాష్ట్ర జేఏసీ నాయకులు కర్నే రాజు అకాల మృతి మేరకులస్తులకు తీరని లోటని పెద్దపల్లి జిల్లా మేరకులస్తుల జేఏసీ కన్వీనర్ గూడూరి లవన్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణ రాజు ఎంతో సేవా భావం కలిగిన వ్యక్తి అని, కరోనా విపత్కర సమయంలో మేరకులస్తులకు ఎంతోమందికి నిత్యవసర సరుకులు కూరగాయలు భోజనాలు మందులు పంపిణీ చేశారని గుర్తు చేశారు, అలాంటి వ్యక్తి ఆకస్మిక మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కర్నే రాజు కుటుంబానికి మేరకులస్తుల తరపున అన్ని విధాల అండగా ఉంటామని పేర్కొన్నారు. 11 దేస్ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మేరకు కులస్తులు హాజరై కర్నె రాజుకు శ్రద్ధాంజలి ఘటించాలని కోరారు.

## కవిత లేఖ కి సంభందించి కాంగ్రెస్ ప్రమేయం లేదు

**కల్వకుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితి విజయ్ కుమార్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కవిత రాసిన లేఖ కాంగ్రెస్ ఏదో చేసినట్లు ఆ పార్టీ వాళ్ళు మాట్లాడుతున్నారు,కాంగ్రెస్ పార్టీ ఏదో లీక్ చేసింది అని చెప్పడం ఆశ్చర్యం కల్గిస్తుంది.అని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్ రెడ్డి సందర్భంగా అన్నారు.అది బిఆర్ఎస్ అంతర్గత రాజకీయ సంక్షోభం అయ్యుండొచ్చు, అంతర్గత ప్రజాస్వామ్యం లేని బిఆర్ఎస్.కేసీఆర్ తో అంతర్గత అంశాలు కవిత చెప్పుకోలేనంత గ్యాప్ వచ్చింది, కనీసం సొంత కూతురికి సమయం ఇవ్వని కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఏ విధంగా సమయం ఇస్తాడో బిఆర్ఎస్ నాయకులు చెప్పాలి.బీఆర్ఎస్ లో అంతర్గత కుమ్ములాటలు, తండ్రికి కూడా తన నిర్ణయాలను నేరుగా చెప్పలేని స్థితి ఎందుకు ?,కేటీఆర్, హరీశ్ రావుకు కూడా అదే పరిస్థితి ఉందా కేసీఆర్ ప్రజలను కలవడు. అసెంబ్లీకి రాడు..సొంత వాళ్ళను కలవడు..ఇదీ బీఆర్ఎస్ పరిస్థితి.కొన్ని రోజుల నుండి కవిత వివిధ వేదికలపై చేస్తున్న ప్రకటనలకు ప్రతిరూపం గా లేఖలోని అంశాలు కనిపిస్తున్నాయి.వరంగల్ సభ బీఆర్ఎస్ లోని కుటుంబ నాయకుల మధ్య అంతరాన్ని పెంచి.నెం 02 కోసం పోరాటం మొదలైంది.టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ మారక బీజేపీ తో కొనసాగిస్తున్న స్నేహం,బీజేపీ, బీఆర్ఎస్ లో మూడు ముక్కలాట అంతర్గత పోరు కొనసాగుతుంది.ఈ తరహా రాజకీయాలని కాంగ్రెస్ ఎప్పుడూ ప్రోత్సహించదు, ఇటువంటి దుర్గతి కాంగ్రెస్ కు లేదు అని ఆయన అన్నారు.

## మోహన్ రెడ్డి ఆకస్మిక మరణం బాధాకరం

**రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాసరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం చుక్కాపూర్ గ్రామానికి చెందిన తుక్కుగూడ రాంకీ విల్లలోని వారి నివాసంలో ఆకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఆహార భద్రత కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకొని వారి పార్థవాదేహానికి నివాళు అర్పించి,కుటుంబ సభ్యులను పరామర్శించారు

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ


**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి మండలంలోని ముకురాల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లని పంపిణీ చేయడం జరిగింది.ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక సంఘం అధ్యక్షులు సూర్యప్రకాష్ రావు , కల్వకుర్తి మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బావండ్ల మధు , తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, పూరీ రమేష్,ముకురాల గ్రామ మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు రేరయ్య,జంగయ్య, షఫీ,శరత్, మల్లేష్,పరశురాములు, మల్లేష్, ఆశ వర్కర్లు, గ్రామ పెద్దలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధి నిధుల వివరాలకై ఆర్టిఐ ద్వారా సమాచారం కావాలి

**ఎన్ హెచ్ ఆర్ సి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్....**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గ్రామ పంచాయతీకి సంబంధించి..గత ప్రభుత్వ నుండి ఇప్పటి ప్రభుత్వం వరకు ఎల్కలపల్లి గ్రామపంచాయతీకి అభివృద్ధి కొరకు ఎన్ని నిధులు వచ్చాయి, అర్హులైన పేదలకు ప్రభుత్వాల నుండి ఇప్పటివరకు ఎలాంటి పథకాలు అందాయో వాటి వివరాలతోపాటు గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు ఎంపీడీవో ద్వారా గ్రామానికి వచ్చిన నిధుల వివరాలపై సమాచార హక్కు చట్టం ద్వారా ఎంపీడీవో కు వాటి వివరాలు అందించాలని శనివారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ మహేందర్ గౌడ్ కోరారు. త్వరలోనే వాటి వివరాలను అందిస్తామని ఎంపీడీవో రామ్మోహన్ తెలపడం జరిగిందన్నారు..

## వసుంధర విజ్ఞాన వికాస మండలి సేవ పురస్కారానికి ఎంపికైన ప్రభంజన్ రెడ్డి



**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** జూన్ నెల 10వ తేదీ హైదరాబాద్ రవీంద్ర భారతిలో వసుంధర విజ్ఞాన వికాసం మండలి సామాజిక చైతన్య వేదిక ప్రత్యేక వార్షికోత్సవ సభలో వివిధ రంగాలకు చెందిన వారిని వారి సేవలను గుర్తించి సత్కరించే కార్యక్రమంలో గత మూడు దశాబ్దాలుగా అయ్యప్ప మాలధారణ అయ్యప్ప స్వామి టెంపుల్ అధ్యక్షులుగా చాలామంది భక్తులకు సౌకర్యాలను కల్పిస్తూ. భక్తులు సేవలు అందిస్తూ గుడికి సేవలు అందిస్తున్న సన్మార్గంలో నడిచే . భక్తి రసం వైపు మంచి సమాజం నిర్మాణం కోసం కృషి చేస్తున్న ప్రభంజన్ రెడ్డి ని గుర్తించి వసుంధర విజ్ఞాన వికాసమండలి జూరి కమిటీఈ పురస్కారానికి ఎంపిక చేసింది..ఈ సందర్భంగా పలువురు ప్రభంజన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్ల పంపిణీ

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** మడుగులు మండలంలోని నాగిల్ల గ్రామంలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు తెలంగాణ మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో నాగిల్ల గ్రామ లో బిఆర్ఎస్ పార్టీ నాయకుల తో కలిసి గ్రామంలోని గర్భిణీ స్త్రీలకు మెడికల్ కిట్లు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో గ్రామ ఆశ కార్యకర్తలు ఆశ వర్కర్స్ తో కలసి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు పాలకుర్ల రాజు గౌడ్ ,గ్రామ అధ్యక్షులు సురమల్ల చెన్నయ్య డాక్టరు వెంకటేష్ మల్లేష్, జగన్, వెంకటయ్య గౌడ్, పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

## జూన్ 2 న, నిర్వహించే తెలంగాణ ఆవిర్భావ వేడుకల ఏర్పాట్ల పరిశీలన..




**అగ్ని ధారా న్యూస్, మందమర్రి మండలం మే 24** మందమర్రి జి.ఎం జి.దేవేందర్ మందమర్రి ఏరియాలో జూన్ 2 న,నిర్వహించే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు కు సంబంధించిన ఏర్పాట్లపై మంగళవారం అధికారులతో జి.ఎం. జి.దేవేందర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జి.ఎం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మందమర్రి సింగరేణి హై స్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేయనున్న వేడుకలకు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించే విధంగా ఉండాలన్నారు.జూన్ రెండవ తేదీ ఉదయం 7.20 గంటలకు రామకృష్ణాపూర్ లోని ఠాగూర్ స్టేడియంలో జాతీయ జెండా ఆవిష్కరించి,సూపర్ బజార్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి అక్కడి నుంచి ర్యాలీగా వెళ్లి రామాలయంలోని అమరవీరుల స్తూపనికి నివాళులు అర్పించి. అక్కడి నుండి మందమర్రి జి.ఎం ఆఫీసులో ఉదయం 9.00 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. సాయంత్రం తెలంగాణ రుచులు, తినుబండారాల స్టాల్స్ సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్తమ ఉద్యోగులకు సన్మానం మొదలగునవి నిర్వహించబడనని తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు పుర ప్రజలు పాల్గొని, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో.. పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఎస్.కె గ్రూప్ ఏజెంట్ ఖా దిర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్,డీజీఎం ఐఇడి రాజన్న, డి.వై.పి.ఎం ఆసిఫ్ మరియు మందమర్రి ఏరియ అన్ని డిపార్ట్మెంట్ల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఆదివారం 25 మే 2025
http://www.agnidharanews.com
అగ్నిధార

# ఉగ్రదాడికి పాల్పడిన టెర్రరిస్టులను అరెస్టు చేసి శిక్షించాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**




**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సాగర్ తో కలిసి కల్వకుర్తిలోని టీఎస్ యుటిఎఫ్ భవనంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా జాన్ వెస్లీ మాట్లాడుతూ పహల్గాం ఉగ్ర దాడిలో 26 మంది చనిపోయారని పాకిస్తాన్ ఇండియా మధ్యన యుద్ధానికి దారి తీసిన సంఘటనకు పాల్పడిన దోషులను ఇంటలిజెన్స్ ఇంత నెట్వర్క్ పెట్టుకొని ఇప్పటికీ అరెస్టు చేయకపోవడం వారిని గుర్తించకపోవడం దురదృష్టకరమని అదే విధంగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో మంచి సంబంధాలు ఉన్నాయని మిత్రుడని చెప్పే మోడీ ఏలాంటి ఒప్పందం లేకుండా పాకిస్తాన్ ఇండియా కు సంబంధం లేకుండా రెండు దేశాల కంటే ముందే నేను జోక్యం చేసుకొని ఇండియా పాకిస్తాన్ యుద్ధాన్ని విరమింప చేశానని మోడీ ప్రకటించడం వెనక అంతర్యం ఏమిటని మోడీ ఈ విషయంపై నోరు విప్పలేదని ఏలాంటి ప్రకటన చేయలేదని దీనిపై మోడీ సమాధానం చెప్పాలని అన్నారు. ఈ దేశంలో పుట్టి దోపిడీ వ్యవస్థ పై తమదైన పంతాలో పోరాడుతున్న మావోయిస్టులు చర్చలకు సిద్ధమని చెప్తున్నప్పటికీ ప్రభుత్వం వారిని చంపేస్తామని అమిత్ షా చెప్తున్నారని ఇది అప్రజా స్వామీకమైన సంఘటనాన్ని చంపే హక్కు ప్రభుత్వానికి ఎవరిచ్చారని అన్నారు. తప్పు చేస్తే చట్టపరంగా శిక్షించటానికి కోర్టులు ఉన్నాయని అన్నారు. భూటకపు ఎన్కౌంటర్లు ఆపిమావోయిస్టులతో చర్చలు జరపాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు మోడీని కలిసొస్తున్నప్పటికీ మోడీ నుండి ఎలాంటి సహకారం లేదని రాష్ట్రానికి నిధులు ఇవ్వడంలో కేంద్ర సర్కారు పై ఒత్తిడి తేవాలి పోరాడాలి గాని అనేకసార్లు కలిసి అతని వద్ద మోకరించడం వల్ల ఉపయోగం లేదని అన్నారు. రైతు భరోసా రైతులందరికీఅందరికీ అందలేదని రెండు లక్షల రుణమాఫీ చేసి రైతులందరికీ రైతు భరోసా అందేటట్లుగా చూడాలని కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ దళారులు మోసాలకు పాల్పడకుండా రైతులను ఆదుకోవాలని విత్తనాలు అందుబాటులో ఉంచి అన్ని విధాల రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిఆర్ఎస్ రజదోత్సవాల సందర్భంగా కెసిఆర్ ఒక్క నిమిషం కూడా బిజెపి పై మాట్లాడకపోవడం పైన కవిత రాసిన లేక కు కేసిఆర్ సమాధానం చెప్పాలి లేకపోతే ప్రజలకు అనేక అనుమానాలు కలిగించడానికి తావిస్తుందని అన్నారు.రాష్ట్రాల హక్కులను హరిస్తూ మతతత్వ ఎజెండాతో ముందుకెళ్తున్న బిజెపితో టిఆర్ఎస్ కలిసి పనిచేయడానికి సిద్ధపడుతున్నట్లుగ ప్రజలు భావించాల్సి వస్తుందని అనుమానం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గం పర్వతాలు జిల్లా కార్యదర్శి యువగ సభ్యులు ఆర్. శ్రీనివాసులు, బి.ఆంజనేయులు దేశ్యనాయక్, సి.ఆంజనేయులు జిల్లా కమిటీ సభ్యులు ఏపీ. మల్లయ్య పి. పరశురాములుఎం. శ్రీనివాసులు పి.నరసింహ, శివవర్మ, అశోక్ తారాసింగ్ నిర్మల, నాగరాజు బాలస్వామి పొదిలి రామయ్య, మరియు పార్టీ నాయకులు బాల్రెడ్డి, జగన్ రామార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి అర్హులకు ప్రొసిడింగులు అందజేత





**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండల పరిధిలోని గట్టు ఇప్పలపల్లి గ్రామంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇండ్లను నిర్మాణాల కోసం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోకూ రి ప్రభాకర్ రెడ్డి మరియు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి లబ్ధిదారులకు ఇల్లు మంజూరు పత్రం అందజేసి ఇంటి నిర్మాణం కోరకు ముగ్గు పోసి భూమి పూజ చేయడం జరిగింది. అనంతరం ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,మిన్నాల డేవిడ్,రేణు రెడ్డి,మట్ట అంజయ్య ఏదుల మచందర్,మండల ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు ఏదుల శంకర్,మాజీ వార్డ్ నెంబర్ నరేందర్ గౌడ్,రాహుల్,పవన్ వాల్మీకి,సురేష్ ముదిరాజ్ రమేష్ కోల సందీప్, కోల నరసింహ మల్లయ్య,కోల సత్తయ్య అచ్చుబోల్మ రియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివేక్ కుటుంబాన్ని తక్షణమే కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలి

**ఐఎన్టియూసి నాయకులు**



**అగ్నిధార న్యూస్,(రామగుండం):** కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ కుటుంబాన్ని పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని ఐ ఎన్ టి యూ సి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య,వైస్ ప్రెసిడెంట్లు వడ్డేపల్లి దాస్ డిమాండ్ చేశారు.శనివారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశం లో వారు మాట్లాడారు.పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో 4దశాబ్దాలుగా రాజకీయంగా చక్రం తిప్పినట్లు చెప్పుకుంటున్న గడ్డం కుటుంబం పార్టీ కార్యకర్తలతో పాటు దళితుల మధ్య విభేదాలు సృష్టిస్తూ నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. అజాత శత్రువు అయిన మంత్రి శ్రీధర్ బాబుపై లేనిపోనీ విమర్శలు చేయించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించా రు.పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ తీసుకున్న ఎస్ సి వర్గీకరణ నిర్ణయాన్ని స్వాగతించాల్సిన వివేక్ పార్టీ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనడం బాధాకరం విచారం వ్యక్తం చేశారు. పార్టీ ప్రతిష్టకు ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరిస్తున్న కాకా కుటుంబాన్ని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు.అనేక పార్టీలు మార్చిన గడ్డం కుటుంబంపై ప్రస్తుతం తమ పార్టీ కార్యకర్తలకే నమ్మకం లేకుండా పోయిందని,పెద్ద పారిశ్రామికవేత్త లుగా తమను తాము చెప్పుకునే గడ్డం కుటుంబం దేశవ్యాప్తంగా 12 తయారీ కేంద్రాలు ఏర్పాటు చేసుకున్నారని, ప్రాతినిధ్యం వహించిన పెద్దపల్లి పార్లమెంట్ లో ఒక్క పరిశ్రమను కూడా స్థాపించకపోవడం లో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు.పార్టీ బలోపేతం తో పాటు నియోజకవర్గ అభివృద్ధికి పాటుబడకుండా స్వప్రయోజనాల కోసమే పనిచేస్తున్నారని విమర్శించారు.ఇప్పటికైనా పార్టీ అధిష్టానం స్పందించి క్రమశిక్షణ చర్యలు తీసుకొని,కార్యకర్తల విశ్వాసాన్ని నిలబెట్టాలని విజ్ఞప్తి చేశారు. విలేఖరుల ఈ సమావేశంలో యూనియన్ వైస్ ప్రెసిడెంట్ సదానందం రిజినల్ జనరల్ సెక్రటరీ టైసన్ శ్రీనివాస్,డిప్యూటీ జనరల్ సెక్రటరీ గడ్డం కృష్ణ,మందమర్రి వైస్ ప్రెసిడెంట్ దేవి భూమయ్య,నాయకులు లాగిశెట్టి ఆంజనేయులు నయీం వెంకటేశ్వర్లు కంకణాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆ దేవుడు చుట్టూ దెయ్యాలు ఎవరు..

**హైదరాబాద్ :** అమెరికాలో కొడుకు గ్రాడ్యుయేషన్ డేకు కవిత వెళ్లిపోయింది. అక్కడ కొడుకు తో కలిసి ఫోటోలు దిగింది. సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. కానీ యాదృచ్ఛికంగా గులాబీ క్యాంపు నుంచి ఎటువంటి ప్రశంసలు కవిత పోస్టుకు దక్కలేదు. ఇక కవిత రాసిన లెటర్స్ బయటకు రిలీజ్ కావడంతో ఒక్కసారిగా కలకలం నెలకొంది. ఈ లెటర్స్ పై గులాబీ పార్టీ మౌత్ పీస్ నమస్తే తెలంగాణ..ఏదో గాయి గత్తర చేయబోయింది గాని.. ఇప్పుడు కవితనే నేనే ఆ లెటర్స్ రాశానని ఒప్పుకుంది. మరి ఈ లెక్కన ఆ పార్టీ మౌత్ పీస్ తలకాయ ఎక్కడ పెట్టుకుంటుందో చూడాలి.. అన్నట్టు శంషాబాద్ విమానాశ్రయంలో దిగి దిగగానే కవితను విలేకరులు చుట్టుముట్టారు. వాళ్లు ఏం అడుగుతారో కవితకు తెలుసు. పైగా తన మనసులో ఎలాంటి భావం ఉందో కూడా ఆమెకు తెలుసు. అందుకనే నేరుగా చెప్పేసింది..” ఆ లెటర్స్ రాసింది నేనే. కానీ అది ఇంటర్నల్ మేటర్. అలాంటి లెటర్స్ లీక్ చేసింది ఎవరో మీరే ఇమాజిన్ చేసుకోండి. కెసిఆర్ దేవుడు లాంటి వ్యక్తి. కానీ ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయి. కెసిఆర్ లీడర్ షిప్ లోనే పనిచేస్తాను. నాకు వేరే వ్యాపకాలు లేవు. పార్టీలో ఇంటర్నల్ ఇష్యూస్ గురించి ఇలాంటి లెటర్స్ రాయడం మాకు కామనే. కానీ ఈసారి మాత్రమే బయటికి ఎక్స్పోజ్ అయింది. కానీ ఈ లెటర్స్ ని చూసి కాంగ్రెస్, బిజెపి నాయకుకు ఎగిరి ఎగిరి పడుతున్నారు. కోతికి కొబ్బరి హాయ్ దొరికినట్టుగా వారు సంబర పడాల్సిన అవసరం లేదు “ ఇవీ విలేకరులతో కవిత మాట్లాడిన మాటలు క్లుప్తంగా..వాస్తవానికి నిన్నటి నుంచి కవిత లెటర్స్ మీద విపరీతమైన చర్చ జరుగుతూనే ఉంది.. కేసీఆర్ క్యాంపు నుంచి ఒక్క ఖండన కూడా రాలేదు. కవిత వర్గాల నుంచి కూడా ఎటువంటి కూడా రాలేదు. దాసోజు శ్రవణ్ లాంటి కొంతమంది నాయకులు స్పందించినప్పటికీ.. అధికారికంగా గులాబీ పార్టీ నుంచి ఎటువంటి ఖండనలు లేవు. అయితే కవిత పై కెసిఆర్ కు కోపం ఉందని, కేటీఆర్ కూడా అలానే ఉన్నాడని.. శంషాబాద్ లో శుక్రవారం చోటుచేసుకున్న పరిస్థితులు చెబుతున్నాయి. కవిత అమెరికా నుంచి వచ్చిన తర్వాత శంషాబాద్ ప్రాంతానికి గులాబీ పార్టీ నాయకులు రాలేదు. అక్కడ గులాబీ పార్టీ జెండాలు కనిపించలేదు. కేటీఆర్, ఇతర నాయకుల ప్రస్తావన కనిపించలేదు. కేవలం జాగృతి నాయకులు, లీడర్లు మాత్రమే అక్కడ కనిపించారు. టీం కవిత అనే పేరుతో కొన్ని ప్లకార్డులు కనిపించాయి. మొత్తంగా చూస్తే పార్టీ పరంగా ఆమెకు దూరంగా ఉండాలని కెసిఆర్ క్యాంప్ నుంచి ఆదేశాలు వచ్చాయని అనుకోవాలా?కెసిఆర్ దేవుడైతే ఆయన చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? కవిత ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్యలు చేశారు? కెసిఆర్ కోటరీలోకి వెళ్లే ధైర్యం కేటీఆర్, హరీష్ రావుకు మాత్రమే ఉంటుంది. మహా అయితే సంతోష్ రావు కొంత పరిధిలోకి వెళ్ళగలడు. అలాంటప్పుడు కెసిఆర్ చుట్టూ ఉన్న దయ్యాలు ఎవరు? హరీష్ రావు తో కవితకు విభేదాలు లేవు. అంటే ఒక రకంగా కవిత పొలిటికల్ గ్రోతింగ్ కు కేటీఆర్ అడ్డుపడుతున్నాడా? అందువల్లే ఆమె రాసిన లెటర్ బయటకు వచ్చిందా? అంటే సోదరుడితో ఉన్న అగాధం కాస్త పెరుగుతున్నట్టే భావించాలా? కానీ కవిత వ్యాఖ్యలతో ఒక స్పష్టత వచ్చినట్టు భావిస్తున్నారు రాజకీయ విశ్లేషకులు.ఒకవేళ ఇది గనుక కేసీఆర్ కుటుంబం ఆడుతున్న నాటకం అయితే.. దానికి కాలమే సమాధానం చెబుతుంది. మొత్తానికి కవిత వేస్తున్న అడుగులు.. ఆమె చేస్తున్న వ్యాఖ్యలు.. ఆలోచనలు జనానికి ఒక క్లారిటీ ఇస్తున్నాయి. ఇప్పటికే ఆమె సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని తండ్రికి ఒక రకమైన హెచ్చరిక పంపింది. ఇప్పుడేమో దయ్యాల ప్రస్తావని తీసుకొచ్చింది. మొత్తంగా కెసిఆర్ అనే వ్యక్తి నీడ నుంచి దూరంగా జరిగి.. సొంతంగా తన రాజకీయ కార్యశాలను నిర్మించుకోబోతున్నట్టు స్పష్టంగా తెలుస్తోంది..

## ఝూన్సీరెడ్డికి బిగిస్తున్న ఉచ్చు

**వరంగల్ :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ సాధించిన విజయాలలో పాలకుర్తి నియోజకవర్గంలో పొందిన విషయం అత్యంత ముఖ్యమైనది. ఎందుకంటే ఈ నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు వరుస విజయాలు సాధించుకుంటూ వస్తున్నారు. పైగా ఇక్కడ గెలిచిన తర్వాత ఆయన మంత్రిగా కూడా పనిచేశారు. అయితే ఎర్రబల్లి దయాకర్ రావు ను ఓడించి యశస్విని రెడ్డి చరిత్ర సృష్టించారు. వాస్తవానికి ఆమె అత్త ఝాన్సీ రెడ్డి పోటీ చేయాల్సి ఉన్నప్పటికీ.. ఆమెకు ఉన్న వీసా, ఇతర ఇబ్బందుల వల్ల పోటీ చేయలేకపోయారు. అప్పటికప్పుడు తన కోడలిని పోటీలోకి దించారు. బలమైన దయాకర్ రావును ఓడించారు. ఓడించడం మాత్రమే కాకుండా.. పాలకుర్తి నియోజకవర్గం లో తన రాజకీయ ప్రస్థానాన్ని మరింత సుస్థిరం చేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగానే దయాకర్ రావు కంచుకోటల లాగా ఉన్న ప్రాంతాలలో స్థానిక నాయకత్వాన్ని బలోపేతం చేస్తున్నారు. ఇందులో కొన్ని రకాల ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఝాన్సీ రెడ్డి ? యశస్విని రెడ్డి దూసుకుపోతున్నారు. అయితే ఇప్పుడు ఝాన్సీ రెడ్డికి తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇవ్వడంతో ఒకసారిగా పాలకుర్తిలో, తెలంగాణ రాష్ట్రంలో సంచలనం నెలకొంది.2017లో ఝాన్సీ రెడ్డి, ఆమె భర్త రాజేందర్రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని తొర్రూరు మండలం గుర్తురు గ్రామంలో 75 ఎకరాల భూమిని కొనుగోలు చేశారు. ఈ భూమిని ఝాన్సీ రెడ్డి ఫెమా నిబంధనలను ఉల్లంఘించి కొనుగోలు చేశారని దామోదర్ రెడ్డి అనే వ్యక్తి అప్పట్లో ఆరోపణలు చేశారు. అంతేకాదు రాష్ట్ర సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాడు నిబంధనలకు విరుద్ధంగా ఝాన్సీ రెడ్డికి అప్పటి రెవెన్యూ అధికారులు పాస్బుక్ మంజూరు చేశారని ఆరోపించారు. దానికి సంబంధించిన ఆధారాలను హైకోర్టుకు సమర్పించారు. అతడు సమర్పించిన ఆధారాలతో ఏకీభవించిన తెలంగాణ హైకోర్టు రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ కు నోటీసులు జారీ చేసింది. అయితే ఈ భూమి విషయంలో విచారణ మొత్తం పూర్తి చేసి.. నివేదిక అందించాలని ఈడి జాయింట్ డైరెక్టర్ కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. 2017లో ఝాన్సీ రెడ్డి యాక్టివ్ పొలిటిషన్ కాదు. అప్పటికి ఆమె రాజకీయాల్లోకి రావాలి అని కూడా అనుకోలేదు. కాకపోతే ఓ ప్రజా ప్రతినిధిని పూర్తిస్థాయిలో నమ్మారని.. అతడి వ్యవహార శైలి నచ్చకపోవడంతో.. నేరుగా ఝాన్సీ రెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని.. తనకు నిబంధనలు అడ్డుగా ఉండడంతో కోడల్ని ఎమ్మెల్యేగా పోటీలో ఉంచారని.. నువ్వా నేనా అన్నట్టుగా సాగిన పోటీలో గెలిపించుకున్నారని పాలకుర్తి నియోజకవర్గం లో ఇప్పటికీ ప్రచారం జరుగుతోంది. అయితే ఝాన్సీ రెడ్డి పై అక్కసు తోనే దామోదర్ రెడ్డి హైకోర్టును ఆశ్రయించాడని కాంగ్రెస్ నాయకుల ఆరోపిస్తున్నారు. దామోదర్ రెడ్డి వెనుక ఓ బలమైన నాయకుడు ఉన్నారని విమర్శిస్తున్నారు. ఝాన్సీ రెడ్డి నిబంధనలను ఉల్లంఘించలేదని.. అంతా న్యాయబద్ధంగానే భూములు కొనుగోలు చేశారని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు.. అయితే ఈ భూ వ్యవహారం ఎటు దారితీస్తుందో చూడాలని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## కరోనా కొత్త వేరియంట్


**హైదరాబాద్ :** సింగపూర్, చైనా, థాయిలాండ్‌లోనే కాదు.. భారత్‌లోనూ యాక్టివ్ కేసులు చాపకింద నీరులా పెరుగుతున్నాయి. కొత్త కేసులు నమోదు కావడం కలకలం రేపుతోంది. భారతదేశంలోని అనేక రాష్ట్రాలలో కరోనావైరస్ జె.ఎన్. 1 వేరియంట్ వ్యాప్తి చెందుతోంది. ప్రస్తుతం మహారాష్ట్రలో 45 కొవిడ్ యాక్టివ్ కేసులు ఉండగా.. కర్నాటకలో 35, ఢిల్లీలో 27 కొవిడ్ యాక్టివ్ కేసులున్నాయి. ఢిల్లీలో నిన్న ఒక్కరోజే 23 కరోనా కేసులు నమోదయ్యాయి.. తెలుగు రాష్ట్రాల్లోనూ కరోనా కలకలం రేపింది. విశాఖ, కడపలో రెండు కేసులు నమోదయ్యాయి. హైదరాబాద్ కూకట్‌పల్లిలో ఓ ప్రైవేట్ డాక్టర్‌కు పాజిటివ్ గా నిర్ధారణ అయింది. అయితే.. కరోనా కేసులు పెరగడానికి కారణం.. కోవిడ్ ఏజె. 1 వేరియంట్ అని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది కోవిడ్ కొత్త వేరియంట్ గా చెబుతున్నారు.. కానీ ఇది నిజంగా కొత్త వేరియంటా..? దాని గురించి భయపడాల్సిన అవసరం ఉందా? కరోనా కేసులు పెరగడంపై నిపుణులు ఏం చెబుతున్నారు..? ఈ వివరాలను తెలుసుకోండి..దేశవ్యాప్తంగా జె.ఎన్. 1 వేరియంట్ కేసులు వెలుగులోకి వస్తున్నాయని ఢిల్లీ ఎయిమ్స్‌లో కమ్యూనిటీ మెడిసిన్ విభాగంలో ప్రొఫెసర్ డాక్టర్ సంజయ్ రాయ్ పేర్కొన్నారు. ఈ వైరస్ గురించి చాలా చర్చలు జరుగుతున్నాయి.. కానీ ఇది కోవిడ్ కొత్త వేరియంట్ కాదు. ఇది దాదాపు ఏడాదిన్నర క్రితం గుర్తించిన పాత వేరియంట్.. ఇది ఓమిక్రాన్ సబ్ వేరియంట్.. దీని గురించి భయపడాల్సిన అవసరం లేదు.. కానీ, ప్రజలు జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం.. ముఖ్యంగా రోగనిరోధక శక్తి బలహీనంగా ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి. ఎందుకంటే ఈ వ్యక్తులు వైరస్ బారిన పడే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.. అని చెప్పారు.ఏజె.1 వేరియంట్ అన్ని లక్షణాలు మునుపటిలాగే ఉన్నాయని.. దగ్గు, జలుబు, తలనొప్పి, తేలికపాటి జ్వరం లాంటి లక్షణాలు కనిపిస్తాయని డాక్టర్ సంజయ్ రాయ్ వివరించారు. రోగులలో శ్వాసకోశ సమస్యలు కనిపించడం లేదు. కరోనా ఒక వైరస్ అని.. వైరస్లు ఎప్పటికీ పూర్తిగా పోవు అని డాక్టర్ రాయ్ పేర్కొన్నారు. వైరస్ ఎప్పటికప్పుడు కనిపిస్తూనే ఉంటుందన్నారు.. వైరస్ తనను తాను సజీవంగా ఉంచుకోవడానికి పరివర్తన చెందుతూనే ఉంటుంది. ఈ క్రమంలో కొత్త వైవిధ్యాలు కూడా వస్తూనే ఉంటాయన్నారు.





సందీప్ స్కెచ్ మాములుగా లేదు..

# స్పిరిట్ కోసం యానిమల్ హీరోయిన్‌ని పట్టుకొచ్చాడుగా..!




డార్లింగ్ ప్రభాస్ ప్రస్తుతం పలు సినిమాలతో బిజీగా ఉన్నాడు. దాదాపు అరడజను సినిమాలు ఆయన ఖాతాలో ఉన్నాయి. అయితే వీటన్నింటిలో కూడా అందరిలో ఆసక్తి పెంచుతున్న చిత్రం స్పిరిట్. ఇంకా షూటింగ్ కూడా స్టార్ట్ కాలేదు కానీ.. స్పిరిట్ గురించి ఓ రేంజ్‌లో చర్చలు జరుగుతున్నాయి. గతేడాది రిలీజైన కల్కి అరివీర భయంకర హిట్టు కొట్టడంతో.. ప్రభాస్ తర్వాత సినిమాలపై ఓ రేంజ్‌లో చర్చ నడుస్తుంది. ప్రస్తుతం ప్రభాస్ మారుతితో రాజా సాబ్.. హను రాఘవపూడి దర్శకత్వంలో ఫౌజీ అనే సినిమా చేస్తున్నారు. ఈ సినిమాలు ఫినిష్ అయ్యాక సందీప్ రెడ్డితో 'స్పిరిట్' చిత్రం చేయనున్నారు. ఈ మూవీ పూర్తి అయ్యాక నాగ్ అశ్విన్ తో కల్కి %-% 2 , ప్రశాంత్ నీల్‌తో సలార్ 2.. అలానే యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మతో ఒక సినిమా చేయనున్నట్టు సమాచారం స్పిరిట్ చిత్రాన్ని సందీప్ ఏ జానర్‌లో తెరకెక్కిస్తాడా అని అందరు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇక ఇందులో హీరోయిన్‌గా దీపిక పదుకొణేని ఎంపిక చేసినట్టు ఇటీవల వార్తలు వచ్చాయి. అయితే దీపికా కండీషన్స్ తట్టుకోలేక ఆమె స్థానంలో యానిమల్ హీరోయిన్‌ని ఎంపిక చేశాడు సందీప్. భారీ యాక్షన్ ఎంటర్టైనర్?లో బాలీవుడ్ బ్యూటీ త్రిప్తి డిమ్రీ హీరోయిన్?గా నటించనున్నట్లు సందీప్ శనివారం సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. దీంతో డార్లింగ్ ఫ్యాన్స్?కు హీరోయిన్ విషయంలో క్లారిటీ వచ్చేసింది. అయితే స్పిరిట్ సినిమాకు సంబంధించి అఫీషియల్?గా ఒక అనౌన్స్మెంట్ రావడంతో ఫ్యాన్స్ ఫుల్ ఖుష్‌లో ఉన్నారు. స్పిరిట్ అనేది ఇప్పుడు మనకు సింపుల్ వర్డ్‌లా అనిపిస్తుంది కానీ.. ఒక్క సారి సినిమా స్టార్ట్ అయ్యాక టైటిల్‌కు జస్టిఫికేషన్ అనిపిస్తుందని సందీప్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో చెప్పాడం చూశాం. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ కూడా సందీప్ స్టార్ట్ చేసినట్లు తెలుస్తుంది. ఈ సినిమాని దాదాపు 9 భాషల్లో తీర్చిదిద్దనున్నట్లు తెలుస్తుంది. తాజాగా చిత్రంలో కథానాయిక త్రిప్తి డిమ్రీ అని అనౌన్స్ చేస్తూ ఆమె పేరును తెలుగుతో పాటు, ఇంగ్లీష్, హిందీ, తమిళ, మలయాళ, కన్నడ, చైనీస్, జపనీస్, కొరియన్ రాశారు. అంటే ఈ సినిమాని ఆ భాషలన్నింటిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాతో ప్రభాస్ రేంజ్ ఎక్కడికో వెళ్లడం ఖాయం.

# విశాల్ ప్రియురాలి కొత్త సినిమా.. ట్రైలర్‌లో దుమ్మురేపిందిగా

సాయి ధన్సిక పేరు ఇప్పుడు సౌత్ ఇండియా చిత్రపరిశ్రమలో బాగా వైరల్ అవుతుంది. నటుడు విశాల్‌తో ఆమె ప్రేమలో ఉండటమే ఇందుకు కారణం. తాజాగా వారిద్దరూ అధికారికంగా తమ ప్రేమ విషయాన్ని ప్రకటించారు. అయితే, తాజాగా సాయి ధన్సిక నటించిన కొత్త సినిమా 'యోగి డా' నుంచి ట్రైలర్ విడుదలైంది. గౌతమ్ కృష్ణ దర్శకత్వం వహించిన యాక్షన్ తమిళ చిత్రంలో సాయాజీ షిండే, కబీర్ దుహాన్ సింగ్ నటించారు. శ్రీ మోనికా సినీ ఫిల్మ్స్ బ్యానర్‌పై వి సెంథిల్ కుమార్ ఈ చిత్రాన్ని నిర్మించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్‌ను విశాల్ ఫిలిం ఫ్యాక్టరీ షేర్ చేసింది. భారీ యాక్షన్ సిన్స్‌లో పోలీస్ ఆఫీసర్‌గా సాయి ధన్సిక దుమ్మురేపింది. ఈ సినిమా కోసం డూప్ లేకుండానే రియల్‌గా ఆమె స్టంట్స్ చేశారట. రజనీకాంత్ హీరోగా తెరకెక్కిన కబాలి మూవీతో తెలుగు ప్రేక్షకులకు బాగా దగ్గరైంది ధన్సిక.. అందులో ఆయన కూతురు (యోగి) పాత్రలో మెప్పించింది. ఇప్పుడు 'యోగి




# వరుణ్ తేజ్ - మేర్లపాక గాంధీ ప్రాజెక్ట్ తొలి షెడ్యూల్ పూర్తి!

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, దర్శకుడు మేర్లపాక గాంధీ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న హారర్-కామెడీ సినిమా నుంచి తాజా అప్‌డేట్ వచ్చింది. 'కొరియన్ కనకరాజు' అనే వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి తొలి షెడ్యూల్ అనంతపురంలో విజయవంతంగా పూర్తయినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించారు. అనంతపురంలో జరిగిన ఈ షెడ్యూల్‌లో చిత్రబృందం ఒక అద్భుతమైన పాటను చిత్రీకరించింది. అంతేకాకుండా, ప్రధాన తారాగణంపై కొన్ని కీలకమైన, ఆసక్తికరమైన సన్నివేశాలను షూట్ చేసినట్లు తెలుస్తోంది. ఈ షెడ్యూల్ పూర్తైనట్లు ప్రకటించడానికి మేకర్స్ వరుణ్ తేజ్ ఉన్న ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సినిమా తదుపరి షెడ్యూల్ ఈ జూన్‌లో కొరియాలో ప్రారంభం కానుందని సమాచారం. ఇది ఒక ఇండో-కొరియన్ ప్రాజెక్ట్ కావడంతో, కొరియాలో చిత్రీకరణ కీలకమైన భాగంగా ఉంది. ఈ చిత్రంలో రితిక నాయక్ కథానాయికగా నటిస్తుండగా, సత్య కీలక పాత్రలో కనిపించనున్నారు. యూవీ క్రియేషన్స్ నిర్మాణ భాగస్వామ్యంతో, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సహకారంతో ఈ సినిమా నిర్మితమవుతోంది. అధిక బడ్జెట్‌తో, భారీ స్థాయిలో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. వరుణ్ తేజ్ అభిమానులతో పాటు, హారర్-కామెడీ జానర్ ఇష్టపడే ప్రేక్షకుల్లో ఈ సినిమాపై మంచి అంచనాలు నెలకొన్నాయి.

# 'షష్టి పూర్తి' ట్రైలర్.. మంచి ప్రయత్నం

'షష్టి పూర్తి' సినిమా ట్రైలర్ తాజాగా వచ్చేసింది. మంచి కంటెంట్‌తోనే ఈ సినిమాను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. 'లేడీస్ టైలర్' సినిమాతో మెప్పించిన రాజేంద్రప్రసాద్, అర్చన సుమారు 38 ఏళ్ల తర్వాత మరోసారి వారిద్దరూ కలిసి 'షష్టి పూర్తి' మూవీలో నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి విడుదలైన ట్రైలర్‌కు మంచి రెస్పాన్స్ వస్తుంది. ఈ మూవీని పవన్ ప్రభ దర్శకత్వంలో రూపేష్ చౌదరి నిర్మించారు. ఈ చిత్రానికి ఇళయరాజా సంగీతం అందించారు. మంచి లవ్ ట్రాక్‌తో పాటు కుటుంబ విలువలకు పెద్ద పీట వేసినట్లు ట్రైలర్‌లో చూస్తే అర్థం అవుతుంది. రాజేంద్ర ప్రసాద్, అర్చన జంటతో పాటు రూపేష్, ఆకాంక్షా సింగ్ యంగ్ జంటగా మెప్పించనున్నారు. మే 30న ఈ చిత్రం విడుదల కానుంది.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com